RNI No : APTEL/26/A3646

ఆంధ్రప్రదేశ్

# గాయత్రి న్యూస్





ప్రచురణ : గుంటూరు జిల్లా - ఆంధ్రప్రదేశ్: బుధవారం 02-09-2026 సంపుటి : 1 సంచిక :99 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు :2/-

# రాష్ట్రాభివృద్ధికి మీ సలహాలు, సూచనలు చెప్పండి: సీఎం చంద్రబాబు

## "ఆడ బిడ్డలు ఎక్కడికి వెళ్లాలన్నా.. ఉచిత బస్సులు తెచ్చాం.

మొగల్తూరు: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ఇంకా బాగా జరగాలి.. అందుకోసం సలహాలు, సూచనలు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులో ఏర్పాటుచేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమం పేదవాడిని నిలబెట్టాలి.. తాత్కాలిక ఉపశమనం ఉండాలన్నారు. "ఆడ బిడ్డలు ఎక్కడికి వెళ్లాలన్నా.. ఉచిత బస్సులు తెచ్చాం. దీపం పథకం ద్వారా 3 సిలిండర్లు ఇస్తున్నాం. పేదల సేవ కోసమే మొగల్తూరు వచ్చాను. సీఎం స్థాయిలో అనేక మార్పులు చేశాను. ఎంత సేవ చేసినా మీ రుణం తీర్చుకోలేను. అనేక సంస్కరణలకు నాంది పలికాం.. ప్రజా చైతన్య కార్యక్రమాలు తెచ్చాం. ఎన్నికల్లో మీరిచ్చిన తీర్పును ఎన్నటికీ మర్చిపోలేను. వైకాపా హయాంలో రాష్ట్రానికి కోలుకోలేని నష్టం జరిగింది. కూటమిగా ఏర్పడి రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నాం. 45 సంవత్సరాలుగా వెనుకబడిన వర్గాలు తెదేపాని అంటిపెట్టుకునే ఉన్నాయి. ఆర్టీసీలో మహిళా కండక్టర్ల వ్యవస్థను తీసుకొచ్చాం. త్వరలో మహిళా డ్రైవర్ల వ్యవస్థను తీసుకొస్తాం. వడ్డెర సమాజిక వర్గానికి మైనింగ్ లీజులు పెట్టాం. గౌడ్ కులానికి మద్యంషాపులు కేటాయిస్తున్నాం. డీఎస్సీపై వైకాపా 350 కేసులు వేసింది. వైకాపా చేస్తోన్న ప్రచారాన్ని డీఎస్సీ ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్లు పెంచాం. పేదల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. పేదలకు చేయూతనిస్తే ఏదైనా సాధించే సత్తా ఉంటుంది" అని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.



మిగతాది 2లో

"ఆడ బిడ్డలు ఎక్కడికి వెళ్లాలన్నా..
ఉచిత బస్సులు తెచ్చాం.
దీపం పథకం ద్వారా 3 సిలిండర్లు ఇస్తున్నాం.
పేదల సేవ కోసమే మొగల్తూరు వచ్చాను.
సీఎం స్థాయిలో అనేక మార్పులు చేశాను.
ఎంత సేవ చేసినా మీ రుణం తీర్చుకోలేను.
అనేక సంస్కరణలకు నాంది పలికాం..
ప్రజా చైతన్య కార్యక్రమాలు తెచ్చాం.
ఎన్నికల్లో మీరిచ్చిన తీర్పును ఎన్నటికీ మర్చిపోలేను.
వైకాపా హయాంలో రాష్ట్రానికి కోలుకోలేని నష్టం జరిగింది.

## ఉగ్రవాదం వ్యూహాత్మక సంపద కారాదు:


### పాక్ పీఎంకు సూటిగా చెప్పిన మోదీ



2లో

ఉగ్రవాదాన్ని ఎగదోసే దాయాది పాకిస్థాన్‌కు భారత్ ఎప్పటికప్పుడు గట్టి హెచ్చరికలు చేస్తోంది. కిర్గిస్థాన్‌లో షాంఘై సహకార సంస్థ (రాజూ) సదస్సు వేదికగా ప్రధాని మోదీ పొరుగుదేశానికి గట్టి సందేశం పంపారు. ఉగ్రవాదం వ్యూహాత్మక సంపద కారాదన్నారు.

## గోదావరి తీర గ్రామాలకు మరో రూ.100 కోట్లు మంజూరు చేయించిన పవన్ కల్యాణ్



2లో

దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు..
దేశ అభివృద్ధి గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమవుతుందన్న గాంధీజీ మాటలను ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి చేతల్లో చూపిస్తున్నారు.
గోదావరి తీర ప్రాంతంలోని గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఇప్పటికే ఏపీపీసీబీ ద్వారా రూ.100 కోట్ల నిధులను మంజూరు చేయించిన పవన్..
ఇప్పుడు మరో రూ.100 కోట్ల నిధులను మంజూరు చేయించారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కేసులో ఆయనపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. రంగనాథ్‌ను తప్పించి మరో అధికారిని నియమించాలని సింగిల్ జడ్జి గతంలో తీర్పు ఇచ్చారు.



## ఏపీ పోలీసులకు క్రీడల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది

- క్రీడలు ఆడటం ద్వారా ఎన్నో ప్రయోజనాలు..
- క్రీడల్లో ఏపీకి మరింత గుర్తింపు రావాలి..
- ఇప్పుడు ఇలా అందరూ కలిసి క్రీడల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని డీజీపీ చెప్పారు.
- పోలీసు ఉద్యోగం చేసేవారు 24 గంటలూ అలర్ట్‌గా ఉండాలని ఆదేశించారు.
- ఏపీ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌ను డీజీపీ ఈరోజు (మంగళవారం) ప్రారంభించి, మాట్లాడారు.




2లో

## విజయసాయిరెడ్డిని సజ్జల కొట్టింది నిజమే: కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

### 'దేశవిదేశాల నుంచి ఆంధ్రులు వచ్చి ఓట్లు వేసి కూటమిని గెలిపించారు.

కూటమి ప్రభుత్వ ఘనవిజయం ఒకచరిత్ర.. వైకాపా ఘోర పరాజయం కూడా చారిత్రకఘట్టం' అని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియా మాట్లాడుతూ.. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ వైకాపా వికృత రాజకీయం చేస్తుందన్నారు.



2లో

## హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం: సీఎం రేవంత్‌రెడ్డి

### రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను యూనివర్సిటీ ఆఫ్ లండన్, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని చెప్పుకొచ్చారు. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ఇంపీరియల్ కాలేజ్‌తో చర్చలు సానుకూలంగా జరిగాయని వివరించారు.




మిగతాది 2లో

ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ఇంపీరియల్ కాలేజ్‌తో చర్చలు సానుకూలంగా జరిగాయని వివరించారు. గాదీూ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌తోనూ సానుకూల ఫలితాలు వచ్చాయని తెలిపారు.వీటు, అమెరికాలోని ఇతర ప్రముఖ విశ్వవిద్యాలయాలతోనూ చర్చలు ఫలప్రదమయ్యాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. సంయుక్త పరిశోధనలు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఓ ప్రణాళిక రచిస్తున్నామని అన్నారు. ప్రొఫెషనల్స్ కోసం ప్రత్యేక కోర్సులు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ విద్యా శక్తికేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# సంపాదకీయం

## ఆరుద్ర మహాసముద్రం

“కవిత కోసమె నేను పుట్టాను, క్రాంతి కోసం కలం పట్టాను” అన్న ఆరుద్ర పుట్టింది 1925 ఆగస్టు 31. ప్రయోగ వాదిగా, అంత్య ప్రాసల ముద్ర ఆరుద్రగా పలు ప్రక్రియా వైవిధ్య సంభరితుడుగా, సినిమా కవిగా తెలుగు సాహిత్యంలో ఆరుద్ర ప్రత్యేక స్థానాన్ని పదిలపరచుకొన్నాడు.“నీలాల నింగిలో ఎర్ర జెండా తోడ, విశ్వ వీణా రవపు విజయ గానమ్ముతో విజయ శంఖారావ విశ్వగీతమ్ముతో కొత్త మార్గాలపై, కొత్త మార్గాలకై కదలవే, కదలవే” అని బావుటా ఎగరేసి కవిత్వపు కాగడాను తన 17వ యేట 1942 లోనే పట్టి పురోగమించారు. ఆయన ఇంటరు మొదటి సంవత్సరం వరకే చదివారు. ఇంటరులో ఆయనకు ఇంగ్లీషు చెప్పిన గురువు రోణంకి అప్పలస్వామి. ఆరుద్ర తన ‘త్వమేవాహం’ కావ్యాన్ని వారికే అంకితమిచ్చారు. ఆరుద్ర 1948 జులై 10 తర్వాతే ‘త్వమేవాహా’న్ని మొదలుపెట్టినప్పటికీ ప్రథమ ముద్రణ వెలువడింది జులై 1949. ‘త్వమేవాహం’ అప్పట్లో సంచలనం. నిజాముకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ పోరాటం నేపథ్యంగా రాయబడిన కావ్యమది. భాషలో ఆరుద్ర ప్రయోగాలు పాఠకులను అదిరిపాటుకు గురి చేశాయి. “బ్రెయిన్‌లో బ్రెన్ గన్, రెయిన్‌లా ఆలోచనల ట్రైన్, స్పయినల్ కార్డులో స్పెయిన్, గ్లూమీ తిమిరాలు చెరిషించి, సైతాను మనల్ని పరిషించునపుడు, నిర్వేదనా పవనాలు వర్షించు, బ్రెయిన్‌లో స్టెన్ గన్లా చెట్లూ చిట్టెలుకలు, చెయిన్సులో మగవాళ్లు, చెరచబడ్డ ఆడవాళ్లు, స్నో తెలుపు, ద్యూతెలుపు” ఇలా బుల్లెట్లలా పదాలు దూసుకొచ్చేసరికి ఆ ఇంగ్లీషు మాటల దూకుడు, ఆ ప్రతీకలు ఆనాటి పాఠకులకు కొరుకుడుపడక వింతగా చూశారు. ఆరుద్ర హృదయాంతర్గత వేదనను, మెదడులోని అలజడిని దాశరథి వివరించిన తరువాత కొంతమందికి అర్థమైంది. దాశరథి ‘అగ్నిధార’, సోమసుందర్ ‘వజ్రాయుధం’ రెండూ తెలంగాణా పోరాట నేపథ్యంలో 1949 లోనే వెలువడ్డాయి.“మేధాశోధన నాళికలో కాలాన్ని పోసి, మండుతున్న గుండెల మీద మరగ బెడతాను. మానవాళికి పనికి వచ్చే ఫలితాల కోసం పాటుపడతాను, పాటకడతాను, కాలాన్ని పట్టి తెచ్చి రాటకేసి కట్టేస్తాను. కాలాన్ని మీకు బానిసగా చేస్తాను. కళ్లల్లో జ్యోతులు వెలిగిస్తాను. భూతల స్వర్గానికి తలుపులు తీస్తా”నని తన ఆకాంక్షను కావ్యారంభంలోనే చెప్పారు. కావ్యంలో ప్రతీకల ప్రయోగం అద్భుతం. కాలానికి సంకేతం గడియారం. గడియారం మన సంఘం. ఇసుక గడియారం, నీటి గడియారాలు పాత కాలపు సంఘాలు. గంటలు శ్రీమంతులు. నిముషాలు మధ్యతరగతి వాళ్లు. సెకండ్లు శ్రామికులు. చిన్నముల్లు శ్రీమంతుల మనస్తత్వానికి సూచి. పెద్దముల్లు మిడిల్ క్లాసు వాళ్ల భావాలకు బరామీటరు. సెకండ్ల ముల్లు శ్రామిక జనుల ఫిలాసఫీకి కొలబద్ద. స్టాప్ వాచి విప్లవాన్ని టైం చేసే సాధనం. పెండ్యులం నిలకడలేని ఊగిసలాట మనస్తత్వానికి ప్రతీక. ‘కీ’ విప్లవానికి ప్రోద్బలకారణం. కాలాన్ని ప్రవాహంగా కూడా భావించారు ఆరుద్ర. మృత్యువుతో పోరాడే తెలంగాణా పౌరుల చైతన్యంతో కవి ‘త్వమేవాహ’మన్నాడీ కావ్యంలో. అంటే నువ్వేనేనని అభేదాన్ని చెప్పాడు. “ఈమె అయస్కాంతకాంత” అనే ఖండికలో పన్నెండు పాదాలు పన్నెండు అంకెలకు గుర్తు.

పాదానికి ఐదక్షరాలు. ఒక అంకె నుండి ఒక అంకెకు రావటానికి పట్టే ఐదు సెకండ్లకు సూచిక. మొత్తం అరవై అక్షరాలు. అరవై సెకండ్లకు సంకేతంగా నిలుస్తాయి. ఇది గడుసైన శిల్పం. ఆరుద్ర ‘టెక్నిక్’ లేని కవిత్వాన్ని ఊహించలేనన్నాడు. కెప్టెన్‌ను తండేల్ అనటం, విమానాన్ని గాలిగెద్ద అనటం, డ్రెడ్జర్‌ను తవ్వోడ అనటం లాంటి పద ప్రయోగాలు ఉన్నాయి. దీనిలోనే ఛందః ప్రయోగాలూ ఉన్నాయి. వచన కవితలా సాగిస్తూ ఇది పద్యమే అని అనుమానం రాకుండా మత్తకోకిల, ఉత్సాహం, కవిరాజ విరాజితం, పృథ్వీవృత్తం, తరలం, మందారదామం, లయగ్రాహి, దండకం, కందం లాంటివి పద్యాలు పేర్లు పెట్టకుండా రాశారు. కుందుర్తి ‘నగరంలో వాన’లో కూడా ఇలా ఛందః ప్రయోగాలు చేశాడు. వచన కవిత్వమనే అభిప్రాయాన్ని కలిగించారు. ఛందస్సుల రహస్యం తెలిసిన వారే అలా రాయగలరు. “ప్రజ భయపడకూడదు ఇల నిజం గెలుస్తుంది కనుక నీతి వెలుస్తుంది. జరామరణాలిక కల. ధ్వజం కొస నిరంతర సమధర్మం చూస్తాం”. ఇది కందపద్యం దీనిలోని సందేశంతోనే ‘త్వమేవాహం’ ముగుస్తుంది.నిర్దేశించిన భావాలను వాక్యాలు బట్వాడా చేయలేవనుకున్నప్పుడు, ఆంగ్ల పదబంధాలను ఉపయోగించటానికి ఆరుద్ర వెనకాడలేదు. ఈ విధానం, ఆరుద్ర మరొక కావ్యం ‘సినీవాలి’ లోనూ కొనసాగింది. ‘సినీవాలి’ అంటే అమావాస్య నాడు కనపడే నెలవంక. ఇది నాలుగేళ్ల కొకసారి మాత్రమే కనిపిస్తుంది. చీకటిలో వెలుగు రేఖ ఉన్నట్లే కష్టాల్లో కూడా ఆశారేఖ ఉంటుందనే అర్థంలో కవి ఈ పదాన్ని గ్రహించాడు. డిగ్రీ చదువుకున్న మధ్యతరగతి యువకుడు సూర్యారావు ఉద్యోగాన్వేషణకు పట్టణానికి వెళ్తాడు. క్లర్కు ఉద్యోగం వస్తుంది. నగరంలో గుమస్తా బతుకు బాధలను నగర జీవనాన్ని ఈ కావ్యంలో ఆరుద్ర చిత్రించారు. పఠాభి ‘ఫిడేలు రాగాల డజన్’ కావ్యంలో నగర జీవన చిత్రణ ఆరుద్రకు స్ఫూర్తి. ఇందులో నాయకుడు మధ్యతరగతి యువకుడు. కలలబేరగాడు. ఇతడేమంటాడంటే “దావానలతుల్యోజ్వల భావానల కీలలోన పడుతూ ఉంటా, భావాలకు బానిసనై కావాలని గాలిమేడ కడుతూ ఉంటా”నంటాడు. ఇది కంద పద్యం. ఇలా ఆరుద్ర ఛందః ప్రయోగాలు చాలా ఉన్నాయి. ‘సినీవాలి’ కావ్యంలో నాటకీయత ఉంది. పాత్రలు సూర్యారావు, తండ్రి, ముగ్గురు వధువులు, కవి. సూర్యారావు, ఆ యువతులతో జరిపిన సంభాషణలు ఆలోచనాత్మకంగా ఉంటాయి. తండ్రి: “అబ్బాయీ! నీ చీకటి బ్రతుకులో పెళ్ళామనే పెట్రోమాక్సు లైట్ కావాలి. జీవితం రేడియో సెట్టుకి భర్త ఏరియల్, భార్య ఎర్త్” అంటాడు. “భార్యభర్తలనే ఏరియల్సు, ఎర్తు ఉన్నా ఏకాభిప్రాయమనే విద్యుచ్ఛక్తి లేకపోతే సెట్టు పలకటం సున్నా” అని అంటాడు అబ్బాయి. పాత్రల సంభాషణలు చమత్కారవంతంగా ఉంటాయి. పాత్రల ప్రవేశానికి మధ్య కవి వ్యాఖ్యానం ద్విపదల్లో ఉంది. “ఆర్జించుకొన్నట్టి ఆవేదనాగ్ని బూర్జువా సరదాల బూజు ధరించ” ఇలా కావ్యం మొత్తం మీద 61 ద్విపదలను రాశారు. అది ఆరుద్ర ప్రత్యేకత, జీవఫలం ప్రేమ అనేది ఈ కావ్యసందేశం కొంతమంది అనుకున్నట్లుగా ఈ కావ్యం విషాదాంతం కాదు. “అయ్యా! మృత్యువుగారూ! పిల్లవాణ్ణి దయచేసి కనికరించండి. లేమి కారుతోంది చూడండి. కలల పంచ నుండి కారే సంతృప్తి ధార, నిద్దుర బిందెలలో పట్టుకోనీయండి” అన్న వాక్యాలతో కావ్యం ముగుస్తుంది.ఆరుద్ర ‘కూనలమ్మ పదాలు’కు ఎన్నో అనుకరణలు వచ్చాయి. జనం నాలుకల మీద నాట్యమాడేవి చాలా ఉన్నాయి. “ఆశ పెరిగిననాడు, అహం పెరిగినవాడు తనకు తానే కీడు ఓ కూనలమ్మా! బ్రూటుకేసిన ఓటు, బురదలో గిరవాటు, కడకు తెచ్చును చేటు ఓ కూనలమ్మా! సగము క్యాపిటలిస్టు, సగము కమ్యూనిష్టు, ఎందు కొచ్చిన రొష్టు ఓ కూనలమ్మా!” అన్నారు. కవిత్వపరంగా ఇవికాక ‘ఆరుద్ర రచన’ (కవితలు) 1985 సంకలనం. విశాఖపట్నంపై 1942లో బాంబులు పడినప్పుడు ‘మరణశాసనం’ కవితలో, “కాలంకాగితమ్మై/ దివాకరుడు స్టాంపయితే/ నా దస్తావేజు మీద/ రేరాజే రాజముద్ర” అంటారు. ఆయన నాట్యశాస్త్రంపై రాసిన ‘హస్తలక్షణ పదాలు’ విశిష్టమైన రచన. ఇందులో భరత నాట్యంలో ముద్రలకు సంబంధించినవి ఆరుద్ర 31 హస్తలక్షణపదాలను చెప్పారు. వీటిలో ఆరుద్రముద్ర ‘బాలగోపాల” అన్నది.నన్నయ్య, విశ్వనాథల మధ్యాక్కరలకంటే భిన్నంగా మంచి గమకంతో ఉండేట్లు మార్పు చేసి రాశారు ఆరుద్ర. వారు సవరించిన విశేషం వారి మాటల్లోనే: “భగణమ్ముపై నొక్క లఘువుపాదుకొలుపును మంచి బిగువు (భల చంద్రగణం)/ నగణమ్ములఘువులను రెండు నడకకై చేర్చుకొననిందు (నలల చంద్రగణం)/ సొగసుగా ఇంద్రగణమందు చొప్పించుకో మాత్ర లైదు/ చిగురించ శుభలక్షణాలు చెప్పరా మధ్యాక్కరాలు” ఇదీ వారి మార్పు. ఇది వారి ప్రయోగం. భార్య రామలక్ష్మి మీద ‘కే.రా త్రిశతి’ పేరుతో మూడువందల కంద పద్యాలను రాశారు. నిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ అయినప్పుడు ఆరుద్ర ఐసియు బెడ్ మీద పడుకొనే వీటిని రాశారు.‘సమగ్రాంధ్ర సాహిత్యం’ పుస్తకంలో ఆరుద్ర ప్రత్యేకత వ్యవహార శైలి. అలాగే అన్నమయ్య, త్యాగయ్య, క్షేత్రయ్య వేమనలను చేర్చి సాహిత్య చరిత్ర రాయటం. అంతకుముందు సాహిత్య చరిత్రల్లోకి ఈ కవులు ఎక్కలేదు. ఈ పరిశోధనలో శీర్షికలను చూస్తేనే దీని లోతును ఊహించవచ్చు. ‘ఆరుద్ర వ్యాస పీఠం’, ‘గురజాడ గురుపీఠం’, ‘రాముడికి సీత ఏమవుతుంది?’, ‘వేమన్న వేదం’... ఇలా ఆరుద్ర రచనల పట్టికకే పేజీలు పడతాయి. ఆరుద్ర దృశ్య నాటికలలో ‘శ్రీకృష్ణదేవ రాయ రూపవాణీ రూపకం’ను గుమ్మడి వగైరా నటులు ప్రదర్శించారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో వరుసగా వందరోజులు ప్రదర్శింపబడింది. ఆరుద్ర కథలు, నాటికలు, నాటకాలు, డిటెక్టివ్ కథలు, డిటెక్టివ్ నవలలు చాలా ఉన్నాయి. ‘ఆడదాని భార్య’ ఆరుద్ర రాసిన అపురూపమైన డిటెక్టివ్ నవల.ఇక ఆరుద్ర సినిమా పాటలూ వందల సంఖ్యలో ఉన్నాయి. మొదటిపాట, ‘బీదలపాట్లు’ (1972) సినిమాలో “ఓ చిలుక రాజా! లయ నీ పెళ్ళెప్పుడయ్యా!” అనేది. ఆరుద్ర రాసిన పెళ్లి పాటలు ఫేమస్. “పందిట్లో పెళ్లవుతున్నాదీ, కనువిందవుతున్నాదీ!”, “శ్రీకారం చుట్టుకుంది పెండ్లి పుస్తకం, ఇక ఆకారం దాల్చునుంది కొత్త జీవితం” ఇది చివరిపాట. ఆరుద్రతో వ్యక్తిగతంగా నాకెంతో అనుబంధం ఉంది. ఈ జన్మదినం సందర్భంగా మరోసారి వారిని ఇలా తలచుకుంటూ ఈ అక్షర రూప నివాళి.

## హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్(ఖ) వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి పోస్టు పెట్టారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లకు ఆసక్తి చూపిస్తోందని తెలిపారు.హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను యూనివర్సిటీ ఆఫ్ లండన్, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని చెప్పుకొచ్చారు. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ఇంపీరియల్ కాలేజ్‌తో చర్చలు సానుకూలంగా జరిగాయని వివరించారు. నాదీూ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌తోనూ సానుకూల ఫలితాలు వచ్చాయని తెలిపారు.వీ×ు, అమెరికాలోని ఇతర ప్రముఖ విశ్వవిద్యాలయాలతోనూ చర్చలు ఫలప్రదమయ్యాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. సంయుక్త పరిశోధనలు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఓ ప్రణాళిక రచిస్తున్నామని అన్నారు. ప్రొఫెషనల్స్ కోసం ప్రత్యేక కోర్సులు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ విద్యా శక్తికేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఉగ్రవాదం వ్యూహాత్మక సంపద కారాదు: పాక్ పీఎంకు సూటిగా చెప్పిన మోదీ

మొదటిపేజీ తరువాయి

ఉగ్రవాదాన్ని ఎగదోసే దాయాది పాకిస్థాన్‌కు భారత్ ఎప్పటికప్పుడు గట్టి హెచ్చరికలు చేస్తోంది. కిర్గిస్థాన్‌లో షాంఘై సహకార సంస్థ (రాజూ) సదస్సు వేదికగా ప్రధాని మోదీ పొరుగుదేశానికి గట్టి సందేశం పంపారు. ఉగ్రవాదం వ్యూహాత్మక సంపద కారాదన్నారు. ఉగ్రవ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని, ద్వంద్వ ప్రమాణాలకు తావుండకూడదని పిలుపునిచ్చారు. మోదీ ఈ సందేశం ఇచ్చిన సమయంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అక్కడే ఉన్నారు.“తీవ్రమైన అంశాలపై అందరిదీ ఒకే మాట ఉండాలి. ఉగ్రవాదాన్ని ఒక విధానంగా ఉపయోగిస్తూ, ఉగ్రమూకలకు ఆశ్రయం కల్పించే దేశాలకు గట్టి సందేశం ఇవ్వాలి. ఉగ్రవాదం ఎవరికీ వ్యూహాత్మక సంపద కారాదని తేల్చిచెప్పాలి” అని మోదీ పేర్కొన్నారు. అలాగే నేటి పరస్పర అనుసంధాన ప్రపంచంలో భద్రతా పరిధి మరింత విస్తృతమైందన్నారు. పశ్చిమాసియా సంక్షోభం అందుకు నిదర్శనమని చెప్పారు. “ఆ ప్రాంతంలో మొదలైన ఘర్షణ అక్కడికే పరిమితం కాలేదు. ఇంధన భద్రత, సముద్ర వాణిజ్యం, సరఫరా గొలుసులు ప్రభావితమయ్యాయి” అని చెప్పారు. అందుకే యుద్ధభూమిలో కాకుండా చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని మరోసారి సూచించారు.దేశ ప్రజలారా.. ఈ మూడు అంశాలు గుర్తుంచుకోండి: ప్రధాని మోదీ ఇరాన్ యుద్ధం , ఉక్రెయిన్-రష్యా యుద్ధం నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మాదకద్రవ్యాల అక్రమరవాణా గురించి కూడా ప్రస్తావించారు. “డ్రగ్స్ అక్రమ రవాణా నేరం మాత్రమే కాదు. యువతకు, ప్రాంతీయ భద్రతకు ఒక తీవ్రమైన ముప్పు” అని హెచ్చరించారు. ఈ సదస్సులో మోదీ, షరీఫ్‌తో పాటు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ పాల్గొన్నారు. బెలారస్, కజక్‌స్థాన్, ఉజ్బెకిస్థాన్, తజికిస్థాన్ దేశాల అధ్యక్షులు హాజరయ్యారు.

## ఏపీ పోలీసులకు క్రీడల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది: డీజీపీ

మొదటిపేజీ తరువాయి




ఉమ్మడి ఏపీ విభజన తర్వాత తొలిసారిగా పోలీసు స్పోర్ట్ మీట్ జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వ్యాఖ్యానించారు. పోలీసు ఉద్యోగం చేసేవారు 24 గంటలూ అలర్ట్‌గా ఉండాలని ఆదేశించారు. పోలీసు ఉద్యోగం నిత్యం అనేక సవాళ్లతో కూడుకున్న పని అని తెలిపారు. ఏపీ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌ను డీజీపీ ఈరోజు (మంగళవారం) ప్రారంభించి, మాట్లాడారు. పోలీసులకు క్రీడల పట్ల కూడా అంత ఆసక్తి కనబరిచే సమయం ఉండదని.. కానీ క్రీడల వల్ల మెంటల్, ఫిజికల్ ఫిట్‌నెస్ వస్తోందని వివరించారు.

క్రీడలు ఆడటం ద్వారా ఎన్నో ప్రయోజనాలు..

ఇప్పుడు ఇలా అందరూ కలిసి క్రీడల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని డీజీపీ చెప్పారు. ఇక్కడ పోటీల్లో గెలవాలని చాలా కష్టపడతారని, ఆలోచన చేస్తారని అన్నారు. ఇదే విధంగా విధుల్లో కూడా అనేక సవాళ్లను ఎదుర్కొని ఆయా కేసులు ఛేదించేలా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. నిత్యం క్రీడలు ఆడటం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. పోలీసులు వృత్తి రీత్యా ఎంత బిజీగా ఉన్నా... క్రీడల్లో రాణించేలా పాల్గొనాలని సూచించారు.

క్రీడల్లో ఏపీకి మరింత గుర్తింపు రావాలి..

ఏపీ పోలీసులకు క్రీడల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందని డీజీపీ కొనియాడారు. గతంలో అనేక పతకాలు వచ్చినా, భవిష్యత్తులో రాష్ట్ర పోలీసులు సాధించే విజయాలతో ఏపీకి క్రీడల్లో మరింత గుర్తింపు రావాలని సూచించారు.

## రాష్ట్రాభివృద్ధికి మీ సలహాలు, సూచనలు చెప్పండి: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

మొగల్తూరు: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ఇంకా బాగా జరగాలి.. అందుకోసం సలహాలు, సూచనలు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులో ఏర్పాటుచేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమం పేదవాడిని నిలబెట్టాలి.. తాత్కాలిక ఉపశమనం ఉండాలన్నారు.

“ఆడ బిడ్డలు ఎక్కడికి వెళ్లాలన్నా.. ఉచిత బస్సులు తెచ్చాం. దీపం పథకం ద్వారా 3 సిలిండర్లు ఇస్తున్నాం. పేదల సేవ కోసమే మొగల్తూరు వచ్చాను. సీఎం స్థాయిలో అనేక మార్పులు చేశాను. ఎంత సేవ చేసినా మీ రుణం తీర్చుకోలేను. అనేక సంస్కరణలకు నాంది పలికాం.. ప్రజా చైతన్య కార్యక్రమాలు తెచ్చాం. ఎన్నికల్లో మీరిచ్చిన తీర్పును ఎన్నటికీ మర్చిపోలేను. వైకాపా హయాంలో రాష్ట్రానికి కోలుకోలేని నష్టం జరిగింది. కూటమిగా ఏర్పడి రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నాం. 45 సంవత్సరాలుగా వెనుకబడిన వర్గాలు తెదేపాని అంటిపెట్టుకునే ఉన్నాయి. ఆర్టీసీలో మహిళా కండక్టర్ల వ్యవస్థను తీసుకొచ్చాం. త్వరలో మహిళా డ్రైవర్ల వ్యవస్థను తీసుకొస్తాం. వడ్డెర సమాజిక వర్గానికి మైనింగ్ లీజులు పెట్టాం. గౌడ్ కులానికి మద్యంషాపులు కేటాయిస్తున్నాం. డీఎస్సీపై వైకాపా 350 కేసులు వేసింది. వైకాపా చేస్తోన్న ప్రచారాన్ని డీఎస్సీ ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్లు పెంచాం. పేదల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. పేదలకు చేయూతనిస్తే ఏదైనా సాధించే సత్తా ఉంటుంది” అని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.ు

## విజయసాయిరెడ్డిని సజ్జల కొట్టింది నిజమే: కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

నెల్లూరు (నగర పాలక సంస్థ): ‘దేశవిదేశాల నుంచి ఆంధ్రులు వచ్చి ఓట్లు వేసి కూటమిని గెలిపించారు. కూటమి ప్రభుత్వ ఘనవిజయం ఒకచరిత్ర.. వైకాపా ఘోర పరాజయం కూడా చారిత్రకఘట్టం’ అని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియా మాట్లాడుతూ.. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ వైకాపా వికృత రాజకీయం చేస్తుందన్నారు. హిందు మతానికి ఘోర అన్యాయం జరిగిందని ఎలా మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ఆలయాల్లో రథాలు తగులబడినప్పుడు, విగ్రహాల తలలు తెగ్గొట్టినప్పుడు, సింహాలు చోరీకి గురైనప్పుడు వైకాపా నేతల నోళ్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏపీని అస్థిరం చేయాలని ఓ భయానక వాతావరణం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పరిశ్రమలు, పెట్టుబడులు రాకూడదని ఫేక్ వీడియోలతో ప్రచారాలు చేస్తే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. వైకాపా క్రెడిట్ చోరీ చూస్తుంటే నాగార్జునసాగర్, సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టులు కట్టింది జగన్ అని చెప్పేట్టు ఉన్నారని ఎద్దేవా చేశారు.

“విజయసాయిరెడ్డి నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ఎంత నీచంగా, ఘోరంగా మాట్లాడారో అందరికీ తెలుసు. విజయసాయిని సజ్జల కొట్టింది నిజమే. మంగళగిరిలో ప్లీనరీ జరిగేటప్పుడు వేదికపై ఎవరితో మాట్లాడించాలనే దానిపై ఇద్దరి మధ్య వివాదం తలెత్తి, మాటామాటా పెరిగి కొట్టింది వాస్తవమే. విజయసాయిరెడ్డి 72 అవమానాలు జరిగాయని చెప్పారు. నాకు ఒక్కడికే తెలిసి మరో ఘోర అవమానం జరిగింది. తన సొంతూరైన తాళ్లపూడికి వచ్చినప్పుడు.. కాకుపల్లి సెంటర్‌లో వంద వాహనాలతో ఘనంగా స్వాగతం పలికారు. దానిపై విజయసాయిని సజ్జల నీచాతినీచంగా దూషించారు. ఆ మాటలు నా నోటితో నేను చెప్పలేను” అని కోటంరెడ్డి తెలిపారు.

## గోదావరి తీర గ్రామాలకు మరో రూ.100 కోట్లు మంజూరు చేయించిన పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి

గోదావరి తీర ప్రాంత గ్రామాల అభివృద్ధి కోసం ఉపముఖ్యమంత్రి కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం మరో రూ.100 కోట్ల నిధులను మంజూరు చేయించారు. గ్రామీణాభివృద్ధి పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని కూటమి పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు.. దేశ అభివృద్ధి గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమవుతుందన్న గాంధీజీ మాటలను ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి చేతల్లో చూపిస్తున్నారు. గోదావరి తీర ప్రాంతంలోని గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఇప్పటికే ఏపీపీసీబీ ద్వారా రూ.100 కోట్ల నిధులను మంజూరు చేయించిన పవన్.. ఇప్పుడు మరో రూ.100 కోట్ల నిధులను మంజూరు చేయించారు.

ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. మొత్తం నిధులలో రూ.90 కోట్ల నిధులను పంచాయతీరాజ్ శాఖ మంజూరు చేయగా, రూ.10 కోట్లను ఆర్‌డబ్ల్యూఎస్ నుంచి మంజూరు చేయించారు. ఈ నిధులను గోదావరి తీర ప్రాంతంలోని ఏడు నియోజకవర్గాల అభివృద్ధికి కేటాయించనున్నారు. మొత్తం రూ.100 కోట్లలో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి రూ.90 కోట్లను కేటాయించనున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ తెలిపారు. మిగిలిన రూ.10 కోట్లలతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయాలను కల్పిస్తామని ఆయన తెలిపారు.

# పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లాలో 2,53,845 మంది ఫించన్లు దారులకు 111.60 కోట్ల రూపాయిలు పంపిణీ.**

**- పింఛన్లను సద్వినియోగం చేసుకుని నిరుపేదలు జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరచుకోవాలి.**

**-ఎన్టీఆర్ బరోసా సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**



గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

స్థానిక ఆదివారపుపేట లైను, రజకులపేట స్వర్ణవార్డు సచివాలయం వద్ద పేదలు సేవలో ఎన్టీఆర్ బరోసా సామాజిక పింఛన్లను మంగళవారం ఇంటింటికి వెళ్ళి ఆప్యాయంగా పలకరిస్తూ, కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకుని పింఛన్లు నగదును స్వయంగా లబ్ధిదారులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అందజేశారు. లబ్ధిదారులతో మమేకమై వారి ఆరోగ్యపరిస్థితులు, జీవనవిధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ యన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు సొమ్మును పొదుపుగా వాడుకుని రేపటికోసం కొంత పొదుపు చేసుకోవాలని అన్నారు. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రతిరోజూ కొంతసేపు వ్యాయామం, నడక వంటి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. జిల్లాలో ఈ నెలలో 2,53,845 మంది ఫించన్లు దారులకు 111.60 కోట్ల రూపాయిలు పంపిణీ చెయ్యడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఫించన్లు పంపిణీ 1వ తేదీన నూరుశాతం పంపిణీ చేయుటకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అనివార్య కారణాలు చేత 01 వ తేదీన తీసుకోని వారికి 02వ తేదీన పంపిణీ చెయ్యడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో 4932 మంది స్వర్ణగ్రామ, స్వర్ణగ్రామ సచివాలయ మరియు ఇతర ప్రభుత్వ సిబ్బందితో పింఛన్లు సొమ్మును ఇంటింటికి వెళ్ళి పంపిణీకి చేస్తున్నారని అన్నారు. జిల్లాలో ఫించన్లు పంపిణీ ఈ రోజు నూరుశాతం పంపిణీకి అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.లక్ష్మిప్రసన్న, డిఆర్డిఏ పిడి టి.వి.విజయలక్ష్మి, నగర పాలక సంస్థ అదనపు కమీషనరు డి.శ్రీనివాస రావు, తహాశీల్దారు యస్.వి. రవీంద్రనాథ్, ఏవో మహాలక్ష్మి, నగరపాలక సంస్థ, రెవిన్యూ, స్వర్ణవార్డు ఉద్యోగులు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 1, గాయత్రి న్యూస్ రిపోర్టర్ : రంజిత్



పట్టణంలోని 19వ వార్డులో పలు బూత్‌ల పరిధిలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు విజయ్‌కుమార్ నాయుడు సూచనలతో కార్యక్రమం చేపట్టారు.లబ్ధిదారులకు పింఛన్లు అందజేసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పేదలు, వృద్ధులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యుడు, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి జి.గోపి, 19వ వార్డు అధ్యక్షుడు జి.మధు, టీడీపీ పట్టణ కార్యదర్శి ఎం.కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన డీఈఓగా ఎల్. లలిత బాధ్యతల స్వీకరణ

మహదేవపూర్ సెప్టెంబర్ 01 (గాయత్రి న్యూస్)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన విద్యాశాఖ అధికారి (డీఈఓ)గా ఎల్. లలిత మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా నూతన కలెక్టరేట్ (ఐడీఓసీ) కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెకు శు భాకాంక్షలు తెలుపుతూ. జిల్లాలో విద్యాశాఖ పనితీరు, పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. దీనిపై నూతన డీఈఓ స్పందిస్తూ.. జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని కలెక్టర్ కు హామీ ఇచ్చారు.

# సీపీఎస్ వద్దు.. ఓపీఎస్ ముద్దు: కాటారంలో టీచర్ల నిరసన

మహదేవపూర్ సెప్టెంబర్ 1 (గాయత్రి న్యూస్)

కాటారం: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కాటారం మండల కేంద్రంలో ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులందరూ సమాన పనికి సమాన వేతనం పొందుతున్నప్పటికీ, పెన్షన్ విషయంలో మాత్రం ఉద్యోగుల మధ్య వ్యత్యాసం చూపడం సరికాదన్నారు. 2003 సంవత్సరం నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని నిలిపివేసి, నూతన పెన్షన్ విధానమైన సీపీఎస్ ను అమలు చేస్తున్నారని తెలిపారు. దీంతో ఉద్యోగుల భవిష్యత్ భద్రతతో పాటు వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితిపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఉద్యోగులు సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉద్యోగులు సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని సీపీఎస్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం ఓపీఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానం అమలు చేయడం ద్వారా ఉద్యోగులు, వారి కుటుంబాలకు భవిష్యత్ భద్రత కల్పించాలని కోరారు. ఉద్యోగుల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. ఓపీఎస్ పునరుద్ధరణ కోసం



తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు రాజు నాయక్, టీపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు బొల్లం సతీష్, టీయూటీ మండల అధ్యక్షులు గురిసింగ విజయలక్ష్మితో పాటు ఉపాధ్యాయులు పద్మజ, సుజాత, సంధ్యారాణి, వెంకటస్వామి, రవిప్రసాద్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వర ముక్తేశ్వర స్వామి బాలాలయంలో ప్రత్యేక పూజలు

మహదేవపూర్ సెప్టెంబర్ 01 (గాయత్రి న్యూస్)



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారి బాలాలయంలో కాలసర్ప దోష నివారణ పూజలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ పూజల్లో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. నాగదేవతను భక్తిశ్రద్ధలతో ఆరాధించి, ప్రత్యేక అర్చనలు చేశారు. జాతకంలోని రాహు-కేతు దోషాలు నివారణమవ్వాలని, కుటుంబ సమస్యలు తొలగి అందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని భక్తులు ఈ పూజల్లో కూర్చున్నారు.పూజా కార్యక్రమాలు విజయవంతంగా ముగిసిన అనంతరం, భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఒకరి వెనుక ఒకరు.. ఒకే గ్రామంలో నలుగురి అంతిమయాత్ర

**- మండలంలోని పార్డి(బీ) గ్రామం చితి మంటలతో కన్నీటి పర్యంతమైంది.**

గాయత్రి న్యూస్ అదిలాబాద్ కుమ్మరి జిల్లా ఇన్చార్జి మెంచు భోజన్న



మండలంలోని పార్డి(బీ) గ్రామం చితి మంటలతో కన్నీటి పర్యంతమైంది. మంగళవారం మధ్యాహ్నం గ్రామంలోని స్మశానవాటికలో నలుగురికి ఒకేసారి దహన సంస్కారాలను నిర్వహించారు. సోమవారం సాయంత్రం మహారాష్ట్రలోని హుడి, తోటంబ గ్రామాల మధ్య జీప్ పల్టీ కొట్టడంతో పార్డి(బీ) గ్రామస్తులు మృతి చెందిన సంగతి తెలిసిందే. మృతి చెందిన సాయిలు, గంగాధర్, గౌరాబాయి, తులసీరామ్‌ల మృతదేహాలను ఒకదాని వెనుక ఒకటి అంత్యక్రియలకు తీసుకువచ్చారు. నాలుగు కుటుంబాల బంధువులు, గ్రామస్థులతో గ్రామం జనసంద్రమైంది. బంధువుల రోదనలతో స్మశానంలో ప్రతి ఒక్కరూ కన్నీరు కార్చారుఅక్క, బావ, మామ వరుసలే.. సాయిలు, గంగాధర్, గౌరాబాయి ఒకే సామాజిక వర్గానికి చెందినవారు. అంత్యక్రియలకు హాజరైన వారికి ఏదో ఒక వరుస బంధుత్వం కలిగినవారే. అక్క, బావ, మామ, కాకా.. మృతులకు బంధుత్వం ఉన్నవారే. గంగాధర్ భార్య ప్రేమల, సాయిలు భార్య ముత్తుబాయి ప్రమాదంలో భర్తలను కోల్పోయారు.అక్క, బావ, మామ వరుసలే.. సాయిలు, గంగాధర్, గౌరాబాయి ఒకే సామాజిక వర్గానికి చెందినవారు. అంత్యక్రియలకు హాజరైన వారికి ఏదో ఒక వరుస బంధుత్వం కలిగినవారే. అక్క, బావ, మామ, కాకా.. మృతులకు బంధుత్వం ఉన్నవారే. గంగాధర్ భార్య ప్రేమల, సాయిలు భార్య ముత్తుబాయి ప్రమాదంలో భర్తలను కోల్పోయారు. కాలం చెల్లిన జీప్.. ప్రమాదానికి కారణమైన జీప్ కాలం చెల్లిందని స్థానికులు మండిపడుతున్నారు. కాలం చెల్లిన వాహనాలు నడుపుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు

# వెలిగొండతో కరువు ప్రాంతాలకు జలభరోసా

**చంద్రబాబు జల సంకల్పానికి నిదర్శనం: ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి**

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 1,గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్



దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభం కావడం కరువు ప్రాంతాల ప్రజలకు చారిత్రక రోజని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. ప్రాజెక్టు ప్రారంభంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ ప్రాంతాల్లో సాగు, తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించనుందని తెలిపారు. ప్రాజెక్టు పూర్తిచేసి ప్రజలకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నికలకు ముందు వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించినప్పటికీ పలు పనులు మిగిలిపోయాయని సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు వాటిని పూర్తిచేసి ప్రజలకు ప్రయోజనం కల్పించడమే ముఖ్యమన్నారు.

వెలిగొండ నీటితో రైతులకు సాగునీరు అందడంతో వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కరువు ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించడంలో ప్రాజెక్టు కీలకంగా మారుతుందన్నారు.'పట్టిసీమతో నిన్న.. వెలిగొండతో నేడు.. పోలవరంతో రేపు.. చంద్రబాబు జల సంకల్పం రాష్ట్రానికి నీటి భద్రత కల్పిస్తోంది' అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వెలిగొండ నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# పెద్ద చెరువు శిఖం భూమిని రక్షించండి

**- ప్రభుత్వం మండల ప్రజా మా రియము**

**- పిర్యాదు చేస్తున్న గ్రామస్థులు**



గాయత్రి న్యూస్ లోకేశ్వర్ మండల్ పొలాస సుమన్

లోకేశ్వరం మండలంలోని పిప్రి గ్రామ శివారులోని పెద్ద చెరువు శిఖం భూమిని గ్రామంలోని గంగపుత్రసంఘసభ్యులు కబ్జా చేసి సాగు చేసుకుంటున్నారని ఆరోపిస్తూ సోమవారం మండల ప్రజావాణిలో పిప్రి గ్రామస్తులు ఎం.పీ.డీ.వో. కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పిప్రి గ్రామస్తులు మాట్లాడుతూ. పిప్రి పెద్ద చెరువుకు సంబందించిన సుమారు నాలుగు రకరాల శిఖం భూమిని గ్రామంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అక్రమంగా వేలంపాట నిర్వహించి కొన్నేండ్లుగా పంట సాగు చేసుకుంటున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఎమర్జెన్సీ వర్క్స్ ప్రొసీడింగ్ పేరిట ఇటీవల రెండు నూతన తూములను నిర్మించడం జరిగిందని వాటిని కూడా ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేయాలని అందులో ఇష్టారీతిన ఇసుక బస్తాలను వేస్తూ గంగపుత్ర సంఘ సభ్యులు అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల ఆధ్వర్యంలో జాయింట్ సర్వే చేపట్టి శిఖం భూముల ఆక్రమణకు అడ్డుకట్ట వేయాలని కోరారు. చెరువు శిఖం భూమిని అక్రమంగా కబ్జాచేసి సాగుచేసుకుంటూ అదేవిధంగా ప్రభుత్వ సొమ్ముతో నిర్మించిన తూముల ధ్వంసానికి పాల్పడ్డ గంగపుత్ర సంఘ సభ్యులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# విహారయాత్రలో విషాదం.. నలుగురు మృతి

**జీబు టైర్ ఊడిన ప్రమాదంలో నలుగురు మృతి చెందిన సంఘటన మహారాష్ట్రలోని తొటంబ - హుడి గ్రామ శివారులో చోటుచేసుకుంది**

గాయత్రి న్యూస్ అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మేంచు భోజన్న



శ్రావణ శని, సోమవారల సందర్భంగా నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని పార్డి ( బి )గ్రామానికి చెందిన పలువురు తీర్థయాత్రకు వెళ్లి వస్తుండగా జీపు బోల్తా పడి నలుగురు మృతి చెందిన ఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కుబీర్ మండలం పార్డి (బి) గ్రామానికి చెందిన పెద్దలు 15 మంది, పిల్లలు 4 గురు మొత్తం 19 మంది కమాండర్ జీబు తీసుకొని తమకు సరిహద్దుగా వున్నా మహారాష్ట్రలోని కైలాష్ టేక్డి, సాసర్కొండ్ దర్శనం కోసం వెళ్ళి తిరిగి వస్తున్నారు.ఈ క్రమంలో మహారాష్ట్రలోని తొటంబ - హుడి గ్రామ శివారులో మధ్య కమాండర్ జీబుకి అదుపు తప్పి ప్రమాదం సంభవించగా జీబు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే చనిపోగా మరొకరు ఆసుపత్రి చేరుకున్నాక చనిపోయారు. ప్రమాదంలో గంగన్న(70), సాయిలు(69) మరో మహిళ అక్కడికక్కడే మృతి చెందగా.. ఆసుపత్రికి చేరుకున్నాక డ్రైవర్ తులసి రామ్ సైతం(26) మృతి చెందారు. తీవ్ర గాయాల పాలైన వారిని స్థానికులు బైంసాలోని ఏరియా ఆసుపత్రి, పలు ప్రైవేట్ ఆస్పత్రిలకు తరలించి చికిత్స అందిస్తున్నారు

1

# పోతుమర్రులో ఘనంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**- ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన వేమూరు ఎమ్మెల్యే,నక్కా ఆనంద బాబు**



సెప్టెంబరు 1, గాయత్రి న్యూస్ :
అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని వేమూరు ఎమ్మెల్యే,మాజీ మంత్రి,నక్కా ఆనందబాబు పేర్కొన్నారు.బాపట్ల జిల్లా వేమూరు మండల పరిధిలోని పోతుమర్రు గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వేమూరు శాసనసభ్యులు,నక్కా ఆనంద బాబు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి అర్హులైన పింఛన్ లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా వృద్ధులు,వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేయడంతో పాటు,వారితో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు.కార్యక్రమంలో కూటమి ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు,కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జ్‌లు,అనుబంధ విభాగాల నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 'సేవా సంకల్ప ఉత్సవం'పై బీజేపీ రాష్ట్ర కార్యశాల

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 1,గాయత్రి న్యూస్:రిపోర్టర్ : రంజిత్
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని 30 రోజులపాటు నిర్వహించనున్న 'సేవా సంకల్ప ఉత్సవం' కార్యక్రమాలపై బీజేపీ రాష్ట్ర కార్యశాల విజయవాడలో నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దక్షిణాది రాష్ట్రాల సేవా సంకల్ప ఉత్సవాల ఇన్‌చార్జి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

**- సేవా కార్యక్రమాలతో ప్రజల్లో వికసిత్ భారత్ సంకల్పం**

2047 నాటికి భారత్‌ను ప్రపంచంలో అగ్రగామి దేశంగా నిలిపే లక్ష్యంతో సేవా సంకల్ప ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి సత్యకుమార్ పిలుపునిచ్చారు. మోదీ జన్మదినం సందర్భంగా నిర్వహించే సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో వికసిత్ భారత్ సంకల్పాన్ని పెంపొందించాలన్నారు.




**- మారుమూల ప్రాంతాలకు సంక్షేమ పథకాలు**

30 రోజులపాటు జరిగే సేవా సంకల్ప ఉత్సవాలను రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లోనూ నిర్వహించాలని పీవీఎన్ మాధవ్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అట్టడుగు వర్గాల ప్రజలకు చేరువ చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

**- తిరుపతి జిల్లా నేతల పాల్గొనడం**

కార్యశాలలో తిరుపతి జిల్లా నుంచి సేవా సంకల్ప ఉత్సవ కమిటీ సభ్యులు సత్యవేడు మునికృష్ణయ్య, మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, బండారు పార్థసారథి, గడ్డం చెంగల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వ్యవసాయ నైపుణ్యాభివృద్ధి శిక్షణ

మహదేవపూర్ సెప్టెంబర్ 01 (గాయత్రి న్యూస్)
మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామ పరిధిలోని రైతువేదికలో మంగళవారం ఆత్మ (రూపీూ) పథకం ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి బాపురావు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. రైతులు తమ అనుభవంతో పొందిన సంప్రదాయ సాగు పరిజ్ఞానాన్ని ఆధునిక సాంకేతికతతో అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ప్రకృతి సేద్యం, ప్రత్యామ్నాయ పంటల సాగు, సమతుల్య ఎరువుల వినియోగం, చీడపీడల నివారణతో పాటు వాతావరణ మార్పులకు అనుగుణమైన సాగు పద్ధతులపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. రైతులు ఆధునిక సాంకేతికత, డిజిటల్ పద్ధతులను వినియోగించుకోవడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకుని, అధిక ఆదాయం పెంచుకోవాలని పిలుపునిచ్చారు.

**పత్తి, వరి పంటలపై క్షేత్ర సందర్శన**

అనంతరం వ్యవసాయ అధికారులు రైతులతో కలిసి క్షేత్ర సందర్శన చేపట్టారు. పత్తి పంటను పరిశీలించి ఆకుమచ్చ తెగులు, రసం పీల్చే పురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను క్షేత్రస్థాయిలో వివరించారు. అలాగే వరి పంటలో ఆశించే చీడపీడలను ముందుగానే గుర్తించి, తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా


వ్యవసాయ అధికారి బాపురావుతో పాటు మండల వ్యవసాయ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మరియు ఆయా గ్రామాల అభ్యుదయ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీలో టీడీపీ నేతలు



తొట్టంబేడు, సెప్టెంబర్ 1,గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్
మండలంలోని తొట్టంబేడు గ్రామం శ్రీరామనగర్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆదేశాలు, టీడీపీ మండల అధ్యక్షుడు రావిళ్ల మునిరాజునాయుడు సూచనల మేరకు తంగేళ్లపాలెం సింగిల్ విండో చైర్మన్ భీమల భాస్కర్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం (మణి) లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జి అయ్యప్ప, యూనిట్ కో-కన్వీనర్ భార్గవ్‌కుమార్, చిన్నపె, పళని తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం: డాక్టర్ నవీన్ రెడ్డి



బజార్ హత్నూర్,గాయత్రి:
టిబి, లేప్రసి, ఎయిడ్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నవీన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పి.హెచ్.సి లో ఆశా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. ప్రస్తుతం టిబి, కుష్టు వ్యాధులకు మెరుగైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, సకాలంలో గుర్తిస్తే ఈ వ్యాధులను పూర్తిగా నయం చేయవచ్చని స్పష్టం చేశారు. ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా గ్రామీణులను చైతన్యపరచాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు.?ఈ సమావేశంలో డిప్యూటీ పారామెడికల్ అధికారులు వామన్ రావు, రమేష్, హెచ్ఈఓ సూర్య ప్రకాష్, సూపర్‌వైజర్ రవీందర్, సిబ్బంది గాజుల రమేష్, అశోక్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత..



గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
మండలకేంద్రమైన కుక్కునూరు గ్రామానికి చెందిన కుచ్చర్లపాటి సత్యనారాయణ రాజు అనారోగ్యంతో బాధపడుతూ, మెరుగైన వైద్యం కోసం స్థానిక జనసేన నాయకత్వాన్ని సంప్రదించగా,వారి సూచన మేరకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు.దరఖాస్తును పరిశీలించిన ముఖ్యమంత్రి కార్యాలయం, ఆయన మెరుగైన వైద్య సహాయంకోసం రూ. 2,77,497/- (రెండు లక్షల డెబ్బై ఏడు వేల నాలుగు వందల తొంభై ఏడు రూపాయలు) మంజూరు చేసింది.మంజూరైన చెక్కును మంగళవారం నాడు కుక్కునూరు మండల కూటమి నాయకత్వం లబ్ధిదారునికి స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారుడు స్పందిస్తూ, తనకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కి,కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండలఅధ్యక్షులు ములిశెట్టి నాగు, జనసేన మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ పిచ్చుక రాజు, కూటమి నాయకులు రమణ రాజు, అంగిరేకుల బాలాజీ, నరేంద్ర రాజు, సమయమంతుల లక్ష్మణస్వామి, గరటం రమణ తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాలకు ఎన్టీఆర్ భరోసా

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 1, గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్



పేదల జీవితాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం అండగా నిలుస్తోందని 22వ వార్డు యూనిట్ ఇన్‌చార్జి నెమళ్లూరు బుజ్జి అన్నారు. మంగళవారం (01-09-2026) పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఎన్టీఆర్ నగర్‌కు చెందిన పెయింటర్ కాల్వ ప్రసాద్ సమస్యను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు బుజ్జి తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాలతో స్థానిక ఏరియా ఆసుపత్రిలో ప్రసాద్‌కు డయాలసిస్ ప్రక్రియ ప్రారంభించినట్లు చెప్పారు. రెండు నెలల్లోనే నెలకు రూ.10 వేల డయాలసిస్ పింఛన్ మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రసాద్‌కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు, వృద్ధులు, భర్తలను కోల్పోయిన కుటుంబాలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఆర్థికంగా తోడ్పడుతున్నాయని బుజ్జి పేర్కొన్నారు. రాష్ట్రంలో 65 లక్షలకు పైగా పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెలా ఒకటో తేదీన లబ్ధిదారుల ఇళ్ల వద్దకే పింఛన్లు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జిలు మెదూరు శివకుమార్, చెంబేటి బాలయ్య, సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ మునికృష్ణ, సునీల్, మౌనిక, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీఎం చంద్రబాబు పర్యటన



గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
పాయకరావుపేట నియోజకవర్గం నందు బుధవారం జరిగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు పరిశీలకులుగా మంత్రులు , ఎమ్మెల్యేలు హాజరయ్యారు.స్థానిక పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ నందు స్థానిక నాయకులు అధికారులతో సమావేశం నిర్వహించి కార్యక్రమం విజయవంతం కొరకు చర్చించారు .ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), హోం మంత్రి వంగలపూడి అనిత, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర , కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ , అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, ఇచ్ఛాపురం శాసనసభ్యులు బెందాల అశోక్ కుమార్ ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న అధికారులు, కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీ ఢీకొని వ్యక్తి మృతి



మహదేవపూర్ సెప్టెంబర్ 01 (గాయత్రి న్యూస్)
మహాదేవపూర్ మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పెట్రోల్ బంక్ సమీపంలో లారీ, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో వినీత్ వెంకటి లట్కారి అనే వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితుడు వినీత్ వెంకటి లట్కారి తన ద్విచక్ర వాహనంపై గుమ్మలకొండ వైపు వెళ్తుండగా, మహాదేవపూర్ నుండి హైదరాబాద్ వైపు ఇసుక లోడ్తో అతివేగంగా వెళ్తున్న లారీ ఎదురుగా వచ్చి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వినీత్కు తీవ్ర గాయాలు కావడంతో ఆయన సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు.
ప్రమాదంపై సమాచారం అందుకున్న మహాదేవపూర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఘనంగా ఎల్ఐసి 70వ. ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గాయత్రి న్యూస్**

గోకవరం ఎల్ఐసి కార్యాలయంలో ఎల్ఐసి 70వ. ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బ్రాంచ్ మేనేజర్ డి.ఎస్.వి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయబడింది. మొదటగా ఎల్ఐసీ నిగమ్ గీత్ ఆలపించారు.ఈ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ ఎల్ఐసి పాలసీదారులకు చేస్తున్న విశిష్ట సేవలను కొనియాడుతూ ప్రపంచంలోనే జీవిత బీమా సంస్థ మూడవ స్థానంలో ఉన్నదని తెలియజేశారు.ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ డి.ఎస్.వి సూర్యనారాయణ మాట్లాడుతూ 1956వ సంవత్సరం సెప్టెంబర్ ఒకటో తేదీన సుమారు ఐదు కోట్ల రూపాయలతో ప్రారంభించిన ఎల్ఐసి సంస్థ దిన దిన అభివృద్ధి చెంది ఇప్పటికి 59.03 లక్షల కోట్లు నికర ఆస్తులు కలిగి,30 కోట్ల పాలసీదారులతో, మార్కెట్ లో ఎల్ఐసి వాటా 65.16 శాతంతో, డెత్ క్లెయిమ్ సెటిల్మెంట్ లో 99.44 శాతం తో ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నదని, భారతదేశంలో ఇన్సూరెన్స్ రంగంలో అగ్రగామిగా కొనసాగుతున్న ఏకక సంస్థ భారత జీవిత బీమా సంస్థని తెలియజేశారు.ఈ వారోత్సవాలు ఏడు రోజులు జరుగుతాయని,విద్యార్థినీ,విద్యార్థులకు క్విజ్,వ్యాసరచనపోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానము చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో,ఆఫీసర్లు కె పోతురాజు, పి టి మారయ్య, ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ కె మురళి కృష్ణ ప్రసాద్,సెక్రెటరీ జి రాధా కృష్ణ, జాయింట్ సెక్రటరీ యం సత్య నారాయణ,,ట్రెజరర్ లీలా కృష్ణ, డెవలప్మెంట్ ఆఫీసర్ చంద్రమౌళి, ఆఫీస్ సిబ్బంది సిబ్బంది, ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ సెక్రెటరీ నాగారపు నాగరాజు,చోడిశెట్టి గుప్తా,కరిబండి నాగేశ్వరరావు,పడమటి నాగేశ్వరరావు,కరి బండి విష్ణు,మసి ముక్కుల రామకృష్ణ, కె రామకృష్ణ, టి సుబ్రమణ్యం, జిఎంఆర్ బాబ్జి,మెప్పెల్లి జయరాజు తదితర ఏజెంట్లు పాల్గొన్నారు.

# ప్యాపర్రు,బోడపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం





**గాయత్రి న్యూస్**

అమృతలూరు మండల పరిధిలోని ప్యాపరు,బోడపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి,ఎం. హేమంత్ భరత్ కుమార్ అధ్యక్షతన మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ,ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పంట బీమా చేసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా సంబంధిత రైతు సేవా కేంద్రంలో ఈ–పంట నమోదు కూడా చేయించుకోవాలని సూచించారు.ఖరీఫ్ –2026 సీజన్‌కు సంబంధించి అన్ని రైతు సేవా కేంద్రాలలో ఈ–పంట నమోదు కార్యక్రమం జరుగుతున్నందున, రైతులందరూ తమ సాగు చేసిన పంటలను తప్పనిసరిగా ఈ–పంటలో నమోదు చేయించుకోవాలని తెలిపారు.అలాగే,ఇప్పటికీ పూర్తిస్థాయిలో వరి సాగు జరగని ప్రాంతాల్లో ఆరుతడి పంటలైన మినుము,పెసర, జొన్న,సజ్జ తదితర పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు.నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా రైతులు ప్రయోజనం పొందాలని తెలిపారు.అనంతరం గ్రామాల్లో వరి పంటలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా వరి పంటలో ఇనుము ధాతు లోపం ఎక్కువగా కనిపిస్తున్నట్లు గుర్తించారు.పొలంలో బెట్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు, నేలలోని ఇనుము అధికంగా అవక్షేపిత రూపంలో ఉండటం వలన మొక్కలకు ఇనుము అందుబాటులోకి రాక ఈ పోషక లోపం ఏర్పడుతుందని రైతులకు వివరించారు.ఇనుము లోపం ఏర్పడినప్పుడు ఆకుల్లోని పత్రహరితం తగ్గిపోయి ఆకులు తెల్లగా మారుతాయని,దీనిని తెల్ల తెగులుగా రైతులు భావించే అవకాశం ఉందని వివరించారు.ఈ లోపం కనిపించిన వెంటనే నివారణ చర్యగా అన్నభేది 5 గ్రాములు ం నిమ్మ ఉప్పు/సిట్రిక్ యాసిడ్ 1 గ్రాము ఒక లీటర్ నీటికి కలిపి, ఎకరాకు సుమారు 200 లీటర్ల ద్రావణాన్ని ఆకులు పూర్తిగా తడిచే విధంగా పిచికారీ చేయడం ద్వారా ఇనుము లోపాన్ని సవరించుకోవచ్చని రైతులకు వివరించారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఏ.పూజ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బొప్పరాజుపై భూపతి రాజు విమర్శలను ఖండిస్తున్నాం.

**- ఏపీ రెవెన్యూ ఎంప్లాయిస్ రాష్ట్ర వైస్ చైర్మన్, వి ఆర్వో ల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి - మద్దాల బాపూజీ**



**గాయత్రి న్యూస్**

ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన కూటమి ప్రభుత్వం నేడు మాట తప్పినందున, రాష్ట్రంలోని ఎనిమిది లక్షల ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాల కోసం ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రజాస్వామ్యబద్ధంగా ఐక్య కార్యాచరణ ఉద్యమాలకు పిలుపు ఇస్తే వాటిని అపహాస్యం చేస్తూ విమర్శిస్తున్న విఆర్వోల రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు విమర్శలను ఏ పి రెవిన్యూ ఎంప్లాయిస్ రాష్ట్ర వైస్ చైర్మన్, వి ఆర్ ఓ ల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి మద్దాల బాపూజీ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా మద్దాల బాపూజీ మాట్లాడుతూ ఎవరు ప్రయోజనాలు కోసం మీరు ఈ స్క్రిప్ట్ చదువుతున్నారో స్పష్టం చేయాలని భూపతి రాజుని ప్రశ్నిస్తున్నా అన్నారు. బొప్పరాజు చంద్రబాబు నాయుడు మనిషని, అందుకే రివర్స్ పియార్సి అంటూ ఉద్యమాలకు తెరతీసాడని 2023 సంవత్సరంలో జగన్ ప్రభుత్వ హయాములో అప్పటి డిజిపి, సజ్జల రామకృష్ణారెడ్డి తదితరులకు వినతి పత్రం ఇచ్చిన మీరు ఈరోజు కుటమి ప్రభుత్వంలో బొప్ప రాజు ని జగన్ మనషి గా చిత్రీకరించడం మీ రెండు నాలుకల దోరనికి నిదర్శనం కాదా అని అడుగుతున్నాను. మీరు బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగులా... లేకుంటే వివిధ పార్టీల తెరవెనుక ముసుగులో ఏ ప్రయోజనం కోసం బొప్పరాజు పై విమర్శ చేస్తున్నారు.అనేక సందర్భాలలో ప్రస్తుత రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వద్ద మీరు పదేపదే మన ప్రభుత్వంలో వీఆర్వో లకు ఏమీ చేయించుకోలేకపోయామని గత జగన్ ప్రభుత్వంలోనే వెంకటరామిరెడ్డి ద్వారా అనేక జీవోలు వచ్చాయని, కనీసం విఆర్ఓ సంఘంతో మీరు చర్చించట్లేదని మీ స్థాయిని మరచి రెవెన్యూ మంత్రి తో అనడం ప్రారంభించినప్పటి నుంచే కదా... రెవెన్యూ మంత్రి మీ ఫోన్ రిసీవ్ చేసుకోకుండా, మీ మెసేజ్లకు జవాబు ఇవ్వకుండా, మీరు వినతి పత్రాలు ఇస్తున్నప్పుడు వారి మొహంలో చిరునవ్వు కూడా లేని పరిస్థితి మీ అసంధర్భవాక్యాలే కారణం కాదా భూపతిరాజు . సీసీఎల్ఏ,రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ తదితరులను పత్రికల్లో విమర్శిస్తూ వీఆర్వో ల సమస్యల పరిష్కారం కాకుండా ఉండడానికి పీఠముడు వేస్తున్నది మీ అనోలిచిత పత్రిక ప్రకటనల వలన రాష్ట్ర ఉన్నతాధికారులను వీఆర్వో ల సంఘానికి దూరం చేసుకుంటున్నది మీరు కాదా భూపతి రాజు . అంతే కాదు మీరు అధికార పార్టీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ మంత్రి తదితర హోదాల్లో ఉంటున్న వ్యక్తిగా ఉహించుకుంటూ విమానాశ్రయాలు రాకతో విదేశీ పెట్టుబడులు పెరిగి, ఉపాధి అవకాశాలు పెరిగి, నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుంది అంటూ ఒకసారి,స్వతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్తలను స్మరించే సందర్భాన్ని దాటి , టాటాలు బిర్లాలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసే స్థాయికి మీరు వెళ్లడం చూస్తుంటే... మీకు మతిభ్రమించింది ఏమో అని భావం కలుగుతుంది. మీ చర్యలు కారణంగా రాష్ట్ర ఉన్నత అధికారులు, ప్రభుత్వ పెద్దలు, ఇతర ఉద్యోగ సంఘాల సహకారం లేకపోవడం వలన 15 వేల మంది విఆర్వోలు సమస్యలు పరిష్కారం కాకపోవడం వాస్తవం కాదా అని ప్రశ్నిస్తున్నాను. మన సంఘం పేరేమిటో తెలియదు, గ్రామ పరిపాలన అధికారుల వ్యవస్థ రెండు దశాబ్దాలు క్రితమే వ్యస్థ రద్దయింది. నేడు విలేజ్ రెవిన్యూ ఆఫీసర్స్ ( వీఆర్వో లు ) గా పిలవబడుతున్నప్పటకీ ఇంకను గ్రామ పరిపాలన అధికారుల సంఘం అనడం మీ అవివేక నాయకత్వంనకు నిదర్శనం. ప్రస్తుతం మీరు ఉన్న సంఘానికి రిజిస్ట్రేషన్ నెంబర్ లేదు, సంఘానికి సభ్యత్వం లేదు, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశాలు ఉండవు, రాష్ట్ర కమిటీ సమావేశంలో చర్చలు జరపరు, నూతన జిల్లాల కమిటీలు ఉండవు, సంవత్సరాలు కావస్తున్నా ఉన్న కమిటీలు పనిచేయవు, మండల, డివిజన్ కమిటీలు వేసుకుని సంవత్సరాలు కావస్తున్న కొత్త జిల్లా కమిటీలకు ప్రయత్నం చేయరు. 22 జిల్లాల మద్దతుతో నియమించబడ్డ మీరు, నేడు నాలుగు జిల్లాల నుండి రెండు జిల్లాలకు మీ పరపతి పడిపోవడం బాధాకరం. రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికై మీరు ఎనిమిది సంవత్సరాల లో 18 జిల్లాలకు మీరు ఒక్కసారి కూడా వెళ్ళనే లేదు. జూమ్ మీటింగులలో అనేక జిల్లాలు మా జిల్లాలకు రండి మహాప్రభో అని మొత్తుకున్నా పట్టించుకోవడం లేదు. అంటే మీకు నాయకత్వం చేయడం రాదు, అధికారులతో సమస్యలు పరిష్కరించుకోవడం తెలియదు అని స్పష్టం అవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా రెవిన్యూ మంత్రి సచివాలయం సాంబర్ కు వివిధ జిల్లాల నుండి వచ్చిన విఆర్వోలకు భోజనం పెట్టించమని మీకు 32,000 వేల రూపాయలు ఇచ్చిన గొప్ప మనసున్న రెవెన్యూ మంత్రి మీ అసంధర్భ వ్యాఖ్యలతో వీఆర్వోలకు న్యాయం చేయలేకపోరని మీరు ఎప్పుడైనా గమనించారా భూపతి రాజు నువ్వొక్కడివే నాయకుడు కాదని, రాష్ట్రంలో చాలా సంఘాలు ఉన్నాయని, అన్ని విఆర్ఓ సంఘాలు వస్తేనే తప్ప మీ ఒక్కరితోనే చర్చలకు ఆహ్వానించలేమని మంత్రివర్యులు పదేపదే చెప్తున్న విషయం మీకు తెలియదా భూపతి రాజు.. ఇప్పటికే మీ వలన 15 వేల మంది విఆర్వోలు తీవ్రంగా నష్టపోయారు ఇకనైనా మీరు,. మీ నోటిని అదుపులో పెట్టుకుని, మీ పిచ్చి పిచ్చి పత్రిక ప్రకటనలతో అనడం మానోకోమని హితవు పలికారు.రెవెన్యూ శాఖలో విఆర్ఓలపై సచివాలయ శాఖ పెత్తనాన్ని తగ్గించుకునేందుకు, కామన్ డి డి వో గా తాసిల్దార్లే ఉండాలని కోరుకుంటూ, పదోన్నతుల పర్సంటేజ్ ను పెంచాలని తదితర సమస్యలకు సానుకూలంగా స్పందిస్తున్న బొప్పరాజు మన వి ఆర్ ఓ ల నాయకులు అందరూ ఐక్యంగా ఉండండి వీఆర్వోలకు త్వరలో న్యాయం జరుగుతుంది అని, అన్ని వీఆర్వో సంఘాలు ఐక్యమై వీఆర్వో లకు మంచి చేయండి అని కోరుతూ ప్రస్తుత ఏపీ జేఏసీ అమరావతి ఐక్య కార్యాచరణఉద్యమాలలో రాష్ట్రంలోని విఆర్వోలు అందరూ భాగస్వాములు కావాలని బాపూజీ పిలుపునిచ్చారు.

5

# కాండ్రేగులలో పండగలా పింఛన్ల పంపిణీ

**- లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**






**గాయత్రి న్యూస్**

జగ్గంపేట మండలం కాండ్రేగుల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. జగ్గంపేట శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి లబ్ధిదారుడిని ఆత్మీయంగా పలకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే పేదలకు నిజమైన భరోసా దక్కిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పింఛన్ కోసం లబ్ధిదారులు నానా ఇబ్బందులు పడితే, కూటమి ప్రభుత్వం వచ్చాక 1వ తేదీ ఉదయాన్నే ఇంటి వద్దకే పింఛన్ అందిస్తున్నామని చెప్పారు. చంద్రబాబు నిర్ణయంతో రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా పింఛన్లు పెంచి ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. వృద్ధులు, వితంతువులకు నెలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు నెలకు 6000 రూపాయలు, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి నెలకు 15,000 రూపాయలు, కిడ్నీ, లివర్, తలసేమియా తదితర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు 10,000 రూపాయల చొప్పున దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో పింఛన్లు అందిస్తున్నామని, ఇది చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఈ పింఛన్ కేవలం డబ్బు కాదు, ఆత్మగౌరవం అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జ్యోతుల నెహ్రూ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ రామిశెట్టి చందర్రావు, య ల్లపు దొరబాబు, ఎంపీడీవో చంద్రశేఖర్, డిప్యూటీ ఎండిఓ శ్రీనివాస్ రెడ్డి, కాండ్రేగుల సెక్రటరీ పాలాటి నూకరాజు, బుర్రి భీమరాజు, రామిశెట్టి పాపారావు, బోదిరెడ్డి నాగార్జున, రామిశెట్టి విష్ణు చక్రబాబు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

3

# కాంట్రాక్ట్, ఒప్పంద పారా మెడికల్ ఉద్యోగుల సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

**గాయత్రి న్యూస్**



ఏపీ పారా మెడికల్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కాంట్రాక్ట్, ఒప్పంద పారా మెడికల్ ఉద్యోగుల సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి అని రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాంట్రాక్టు,ఒప్పందం, ఉద్యోగులు సిబ్బంది తమ సమస్యలు పరిష్కరించాలని గత తొమ్మిది రోజుల నుంచి నిరసన తెలుపుతూ విధులకు హాజరు అవుతున్నారు.గత రెండు రోజు నుంచి ఆన్లైన్ రిపోర్ట్స్ కూడా చేయడం లేదని ఏపీ జె.ఏ.సి కాంట్రాక్టు ఉద్యోగం సంఘనాయకులు శివంజినేయులు తెలియచేసినారు. నిరంతర వైద్య సేవలందిస్తున్న కాంట్రాక్టు, ఒప్పంద పారా మెడికల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారి సేవలను క్రమబద్ధీకరించాలని, బకాయి వేతనాలు చెల్లించాలన్నారు. జె.ఏ.సీ నాయకులు ల్యాబ్ టెక్నీషియన్ రమాదేవి, స్టాఫ్ నర్సులు జ్యోష్న, సునీత, ఎఫ్.ఎన్.ఓ. ఉషా తదితరులు పాల్గున్నారు.

# బొప్పరాజుపై భూపతి రాజు విమర్శలను ఖండిస్తున్నాం.

**- ఏపీ రెవెన్యూ ఎంప్లాయిస్ రాష్ట్ర వైస్ చైర్మన్, వి ఆర్వో ల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి - మద్దాల బాపూజీ**



గాయత్రి న్యూస్

ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన కూటమి ప్రభుత్వం నేడు మాట తప్పినందున, రాష్ట్రంలోని ఎనిమిది లక్షల ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాల కోసం ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రజాస్వామ్యబద్ధంగా ఐక్య కార్యాచరణ ఉద్యమాలకు పిలుపు ఇస్తే వాటిని అపహాస్యం చేస్తూ విమర్శిస్తున్న విఆర్వోల రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు విమర్శలను ఏ పి రెవిన్యూ ఎంప్లాయిస్ రాష్ట్ర వైస్ చైర్మన్, వి ఆర్ ఓ ల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి మద్దాల బాపూజీ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా మద్దాల బాపూజీ మాట్లాడుతూ ఎవరు ప్రయోజనాలు కోసం మీరు ఈ స్క్రిప్ట్ చదువుతున్నారో స్పష్టం చేయాలని భూపతి రాజుని ప్రశ్నిస్తున్నా అన్నారు. బొప్పరాజు చంద్రబాబు నాయుడు మనిషని, అందుకే రివర్స్ పియార్సి అంటూ ఉద్యమాలకు తెరతీసాడని 2023 సంవత్సరంలో జగన్ ప్రభుత్వ హయాములో అప్పటి డిజిపి, సజ్జల రామకృష్ణారెడ్డి తదితరులకు వినతి పత్రం ఇచ్చిన మీరు ఈరోజు కుటమి ప్రభుత్వంలో బొప్ప రాజు ని జగన్ మనిషి గా చిత్రీకరించడం మీ రెండు నాలుకల దోరనికి నిదర్శనం కాదా అని అడుగుతున్నాను. మీరు బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగులా... లేకుంటే వివిధ పార్టీల తెరవెనుక ముసుగులో ఏ ప్రయోజనం కోసం బొప్పరాజు పై విమర్శ చేస్తున్నారు.అనేక సందర్భాలలో ప్రస్తుత రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వద్ద మీరు పదేపదే మన ప్రభుత్వంలో వీఆర్వో లకు ఏమీ చేయించుకోలేకపోయామని గత జగన్ ప్రభుత్వంలోనే వెంకటరామిరెడ్డి ద్వారా అనేక జీవోలు వచ్చాయని, కనీసం విఆర్ఓ సంఘంతో మీరు చర్చించట్లేదని మీ స్థాయిని మరచి రెవెన్యూ మంత్రి తో అనడం ప్రారంభించినప్పటి నుంచే కదా... రెవెన్యూ మంత్రి మీ ఫోన్ రిసీవ్ చేసుకోకుండా, మీ మెసేజ్లకు జవాబు ఇవ్వకుండా, మీరు వినతి పత్రాలు ఇస్తున్నప్పుడు వారి మొహంలో చిరునవ్వు కూడా లేని పరిస్థితి మీ అసంధర్భవాక్యాలే కారణం కాదా భూపతిరాజు . సీసీఎల్ఏ,రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ తదితరులను పత్రికల్లో విమర్శిస్తూ వీఆర్వో ల సమస్యల పరిష్కారం కాకుండా ఉండడానికి పీఠముడు వేస్తున్నది మీ అనోలిచిత పత్రిక ప్రకటనల వలన రాష్ట్ర ఉన్నతాధికారులను వీఆర్వో ల సంఘానికి దూరం చేసుకుంటున్నది మీరు కాదా భూపతి రాజు . అంతే కాదు మీరు అధికార పార్టీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ మంత్రి తదితర హోదాల్లో ఉంటున్న వ్యక్తిగా ఉహించుకుంటూ విమానాశ్రయాలు రాకతో విదేశీ పెట్టుబడులు పెరిగి, ఉపాధి అవకాశాలు పెరిగి, నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుంది అంటూ ఒకసారి,స్వతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్తలను స్మరించే సందర్భాన్ని దాటి , టాటాలు బిర్లాలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసే స్థాయికి మీరు వెళ్లడం చూస్తుంటే... మీకు మతిభ్రమించింది ఏమో అని భావం కలుగుతుంది. మీ చర్యలు కారణంగా రాష్ట్ర ఉన్నత అధికారులు, ప్రభుత్వ పెద్దలు, ఇతర ఉద్యోగ సంఘాల సహకారం లేకపోవడం వలన 15 వేల మంది విఆర్వోలు సమస్యలు పరిష్కారం కాకపోవడం వాస్తవం కాదా అని ప్రశ్నిస్తున్నాను. మన సంఘం పేరేమిటో తెలియదు, గ్రామ పరిపాలన అధికారుల వ్యవస్థ రెండు దశాబ్దాలు క్రితమే వ్యస్థ రద్దయింది. నేడు విలేజ్ రెవిన్యూ ఆఫీసర్స్ ( వీఆర్వో లు ) గా పిలవబడుతున్నప్పటకీ ఇంకను గ్రామ పరిపాలన అధికారుల సంఘం అనడం మీ అవివేక నాయకత్వంనకు నిదర్శనం. ప్రస్తుతం మీరు ఉన్న సంఘానికి రిజిస్ట్రేషన్ నెంబర్ లేదు, సంఘానికి సభ్యత్వం లేదు, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశాలు ఉండవు, రాష్ట్ర కమిటీ సమావేశంలో చర్చలు జరపరు, నూతన జిల్లాల కమిటీలు ఉండవు, రెవెన్యూ శాఖలో విఆర్ఓలపై సచివాలయ శాఖ పెత్తనాన్ని తగ్గించుకునేందుకు, కామన్ డి డి వో గా తాసిల్దార్లే ఉండాలని కోరుకుంటూ, పదోన్నతుల పర్సంటేజ్ ను పెంచాలని తదితర సమస్యలకు సానుకూలంగా స్పందిస్తున్న బొప్పరాజు మన వి ఆర్ ఓ ల నాయకులు అందరూ ఐక్యంగా ఉండండి వీఆర్వోలకు త్వరలో న్యాయం జరుగుతుంది అని, అన్ని వీఆర్వో సంఘాలు ఐక్యమై వీఆర్వో లకు మంచి చేయండి అని కోరుతూ ప్రస్తుత ఏపీ జేఏసీ అమరావతి ఐక్య కార్యాచరణఉద్యమాలలో రాష్ట్రంలోని విఆర్వోలు అందరూ భాగస్వాములు కావాలని బాపూజీ పిలుపునిచ్చారు.

# నేడు పవన్ కళ్యాణ్ జన్మదిన'' వేడుకలను జయప్రదం చేయాలి

**- జనసేన శ్రేణులకు జయమంగళ పిలుపు**



గాయత్రి న్యూస్

జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ సోమవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వేడుకల ఏర్పాట్లపై ఆయన ఆధ్వర్యంలో నాలుగు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈరోజు 2వ తేదీ ఉదయం 9.00 గంటలకు ఎమ్మెల్సీ కార్యాలయం వద్ద కేక్ కటింగ్ నిర్వహించి, అనంతరం ట్రావెలర్స్ బంగ్లా వరకు బైక్ ర్యాలీ చేపట్టి జెండాను ఆవిష్కరించనున్నారు. అక్కడి నుంచి మార్కెట్ యార్డ్ వరకు బైక్ ర్యాలీ కొనసాగి, అనంతరం సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జయమంగళ వెంకటరమణ కోరారు. ఈ సమావేశంలో ముమ్మారెడ్డి నాగమల్లేశ్వరరావు, బెల్లపు కొండ వెంకన్నబాబు, బోయిన రాజేష్, రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీమతి బట్టు లీలా కనకదుర్గ, మైగాపుల రామాంజనేయులు, సి. హెచ్. నందకిషోర్, చిట్టూరి సురేష్, మునగాల పృథ్వి తదితరులు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన బొండా సిద్దు బాబు





గాయత్రి న్యూస్

ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు గారి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం కూర్మయ్య వంతెన సెంటర్, జండా చెట్టు సెంటర్ వద్ద ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువ నాయకుడు బొండా సిద్దు బాబు హాజరై పింఛన్దారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా సిద్దు బాబు మాట్లాడుతూ.. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఎంతో భరోసానిస్తున్నాయని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ అధ్యక్షులు మాచర్ల గోపీనాథ్, విజయకృష్ణ సూపర్ బజార్ డైరెక్టర్ దొంగర ఆంజనేయులు, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు ఉట్టి శ్రీనివాస్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కండేపల్లి గిరీష్, మైనార్టీ నాయకులు సఫీ, సీనియర్ నాయకులు గీద దుర్గారెడ్డి, ఇందూరి సాయి, వార్డు సిబ్బంది, శానిటేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సమాచారం ఇచ్చి బహుమతి గెలుచుకోండి..
# అంటున్న కాకినాడ జిల్లా పోలీసులు

**- రైజ్ ఎగైనెస్ట్ గంజా పేరుతో భారీ అవగాహన సదస్సు నిర్వహించిన కాకినాడ జిల్లా పోలీస్**

**- జిల్లా పోలీసు కార్యాలయం,**



గాయత్రి న్యూస్

జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం లక్ష్యంగా కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం "రైజ్ ఎగైనెస్ట్ గంజా" పేరుతో విద్యార్థులు, యువత మరియు ప్రజలకు గంజాయికి వ్యతిరేకంగా విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గంజాయి వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబ వ్యవస్థకు, సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసులతో పాటు విద్యార్థులు, యువత మరియు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం "రైజ్ ఎగైనెస్ట్ గంజా" పోస్టర్ ను ఎస్పీ చేతుల మీదుగా విడుదల చేశారు."సమాచారం ఇవ్వండి -- సమాజాన్ని కాపాడండి", "గంజాయి రహిత సమాజం -- మనందరి బాధ్యత" అనే నినాదాలతో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. గంజాయికి సంబంధించిన సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు, విలువైన సమాచారాన్ని అందించిన వారికి తగిన బహుమతి కూడా అందజేస్తామని జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్, ఐపీఎస్ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్, పోర్ట్ ఇన్స్పెక్టర్ పి. సునీల్ కుమార్, వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. నాగ దుర్గారావు, టూటౌన్ ఇన్స్పెక్టర్ మజ్జి అప్పలనాయుడు, కాకినాడ రూరల్ ఇన్స్పెక్టర్ డి. కృష్ణ చైతన్య, త్రీటౌన్ ఇన్స్పెక్టర్ కె.వి.ఎస్. సత్యనారాయణ, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ డి. దుర్గా శేఖర్ రెడ్డి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాసరావు, తిమ్మాపురం ఎస్సై వై. గణేష్ కుమార్, ఎస్బీ ఎస్సై శోభన్ కుమార్, పోలీసు సిబ్బంది, వివిధ కళాశాలలకు చెందిన సుమారు 1,200 మంది విద్యార్థులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కొండపల్లిలో ఎమ్మెల్యే సత్యప్రభ చొరవతో నూతన అంగన్వాడీ కేంద్రం ప్రారంభం

**- సీడీపీవో పద్మావతి ఆధ్వర్యంలో కార్యక్రమం**





గాయత్రి న్యూస్

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం బురదకోట పంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామం కొండపల్లిలో ధర్తి ఆభా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకంలో భాగంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చొరవతో నూతనంగా మంజూరైన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. సీడీపీవో పద్మావతి,ప్రత్యేక అధికారి,ఎంఈవో వి.రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిమ్మల అప్పారావు,ఐసీడీఎస్ సూపర్వైజర్లు ఎన్ వరలక్ష్మి,జి చక్రవేణి,అంగన్వాడీ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీపీవో పద్మావతి మాట్లాడుతూ నూతన అంగన్వాడీ కేంద్రం ఏర్పాటుతో కొండపల్లి గ్రామంలోని చిన్నారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. బాల్యదశ నుంచే చిన్నారుల్లో విద్య, నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు పోషకాహారం,ఆరోగ్య సంరక్షణ అందించడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలకంగా పనిచేస్తాయని తెలిపారు. కేంద్రం ద్వారా చిన్నారులతో పాటు గర్భిణులు,బాలింతలకు అవసరమైన సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల ఐక్యతే పార్టీకి బలం

- 2029లో రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం..
- గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి
- కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి.
- స్టేషన్ ఘనపూర్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతాం
- వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



గాయత్రి న్యూస్

జఫర్‌గఢ్ మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం, నూతన గ్రామ కమిటీల పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని జఫర్‌గఢ్ మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం, నూతన గ్రామ కమిటీల పరిచయ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నూతన గ్రామ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.పదేళ్ల అణచివేత పాలనకు చరమగీతం పాడి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీని పదేళ్లపాటు కష్టపడి బలోపేతం చేసిన కార్యకర్తల పట్టుదల, శ్రమ ఫలితంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి మౌలిక వసతుల దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తూ రానున్న రోజుల్లో పార్టీకి తిరుగులేని విజయాలు అందించేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రజలకు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయకత్వంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చారని ఎంపీ తెలిపారు. దాదాపు రూ.1,400 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. గతంలో 20 ఏళ్లు వెనుకబడిన నియోజకవర్గాన్ని వేగంగా అభివృద్ధి పథంలోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో నియోజకవర్గ సమస్యలపై అత్యధికంగా మాట్లాడే అవకాశం ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మహిళలు, బడుగు బలహీన వర్గాలను ముందుకు తీసుకెళ్లే పార్టీ అని, తాను, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇందుకు నిదర్శనమని కావ్య అన్నారు. స్టేషన్ ఘనపూర్‌లో కొత్త పాత నాయకులు, కార్యకర్తల సమన్వయంతో పార్టీ బలపడిందన్నారు. ఇతర నియోజకవర్గాల్లో కనిపించే గ్రూపు రాజకీయాలకు తావులేకుండా ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందరినీ కలుపుకొని ముందుకు సాగుతున్నారని తెలిపారు.కార్యకర్తలు చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి పార్టీ కోసం ఐక్యంగా పనిచేయాలని ఎంపీ సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే పార్టీ నాయకత్వం, ఎమ్మెల్యే లేదా తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ కమిటీలు కాంగ్రెస్ పార్టీకి పునాదిలాంటివని, ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీని బలోపేతం చేయాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పిలుపునిచ్చారు. 2029లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడంతో పాటు తెలంగాణలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, రైతులకు అందించిన ప్రయోజనాలు, మహిళలు, విద్యార్థులు, యువతకు చేపట్టిన కార్యక్రమాలు, రాష్ట్రానికి తీసుకువచ్చిన పెట్టుబడుల వివరాలను కార్యకర్తలకు అందిస్తామని ఎంపీ తెలిపారు. వాటిని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు ప్రజలతో నేరుగా చర్చించాలని సూచించారు.రానున్న ఎన్నికల్లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి అత్యధిక మెజారిటీ సాధించేలా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రారంభించాలన్నారు. పార్టీ విజయంలోనే కార్యకర్తల భవిష్యత్తు కూడా ఉందని చెప్పారు. పార్టీ కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని కావ్య కోరారు. మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ కమిటీల్లో మహిళలను పెద్దఎత్తున భాగస్వాములను చేసి నాయకత్వ అవకాశాలు కల్పించాలని సూచించారు.

### రాహుల్ గాంధీ నాయకత్వంలో రాజ్యాంగ పరిరక్షణ

కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ విలువలను విశ్వసిస్తుందని, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకత్వం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన రాజ్యాంగబద్ధ మార్గంలో ముందుకు సాగుతోందని ఎంపీ అన్నారు. దేశ భవిష్యత్తు, యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకర్తలు ఐక్యంగా, క్రమశిక్షణతో, సైనికుల్లా పనిచేస్తే తెలంగాణలో మరోసారి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడం, కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలోపేతం చేయడం ఖాయమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

# బంగారు తెలంగాణ కాదు - బహుజన తెలంగాణ కావాలి

- ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు రావాలి
- రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటుతాం

గాయత్రి న్యూస్

. నమస్తే ఇందూర్.భద్రాద్రి కొత్తగూడెం.సెప్టెంబర్ 1: బహుజన తెలంగాణ అంటే అన్ని కులాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందటమేనని, అగ్రవర్ణాల్లో ఉన్న పేదలు కూడా అభివృద్ధి చెందాలని ఆధార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సుప్రీంకోర్టు న్యాయవాది డా.ఈడా శేషగిరిరావు అన్నారు. మంగళవారం అలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఆధార్) పార్టీ సమావేశం అశ్వరావుపేటలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంటే కేశవ్ గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ ఊకె ముత్తయ్య దొర ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డా . ఈడా శేషగిరిరావు హాజరై మాట్లాడుతూ తెలంగాణ సాధించుకున్న తర్వాత ప్రజల జీవితాల్లో అనుకున్న స్థాయిలోమార్పు రాలేదని ఆయన పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యం కల్పిస్తూ బడుగు బలహీన వర్గాలను అందలం ఎక్కించాలనే ముఖ్య ఉద్దేశంతో రాజకీయ మనుగడ సాగిస్తున్న ఆధార్ పార్టీ వైపు తెలంగాణ ప్రజానీకం చూస్తుందన్నారు.వెనుకబడిన వర్గాలు ఐక్యంగా ఉంటేనే హక్కుల సాధన తో పాటు మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారుయువత అన్ని రంగాల్లో రాణించాలని, సమాజ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా పనిచేయాలన్నారు. సమాజంలోని అన్ని వర్గాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. బీసీ వర్గాలకు వారి జనాభా నిష్పత్తి కి అనుగుణంగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గ ప్రజలకు ఆధార్ పార్టీ వెన్నంటే ఉంటుందని ఆయన తెలిపారు. 2028లో అధికారమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని, రాష్ట్రంలో మిగతా పార్టీలన్నీటికి సరైన ప్రత్యామ్నాయం ఆధార్ పార్టీ అని,ప్రజా సమస్యలపై పోరాటం చేసే ఆసక్తి కలిగిన యువతీ, యువకులకు ఆధార్ పార్టీలో అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లో ఆధార్ పార్టీ పోటీ చేసే విధంగా ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఆధార్ పార్టీ మేనిఫెస్టో ను



ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. త్వరలో జరగబోయే ఖమ్మం, వరంగల్, హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆధార్ పార్టీ సత్తా చూపుతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆదార్ పార్టీ ఉపాధ్యక్షుడు అంబోజు బుడ్డ య్య ,ఎస్టీ సెల్ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఇంచార్జి ప్రేమ్ దయాల్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కుక్కల నాగేశ్వరరావు గౌడ్,నాయకులు తల్లాడ వెంకన్న, శ్రీనివాస్ గౌడ్,రవి ,రాయల పోలయ్య, ఈడ అశోక్,మంగపతీ ,అక్కులయ ,సునీల్, నూక రమేష్ , వెంకట్,రహీం పాషా సుమలత, దీప్తి, కరిష్మా, షేక్ సీనా, సుహాసిని , రాధ, అలివేలు , లక్ష్మీ,సుమతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు



గాయత్రి న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్ష బారాస, భాజపా నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కుమ్మరి కుంట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏరుకొండ రమేష్ ఆరోపించారు. మంగళవారం దంతాలపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగులను మోసం చేసింది బారాస ప్రభుత్వమేనని, వారి పట్ల మొసలి కన్నీరు కార్చడం సరికాదన్నారు. ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకం తెచ్చింది కాంగ్రెస్ అని, అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు ఉపకార వేతనాలు రియంబర్స్మెంట్ చెల్లిస్తున్నామని. గత ప్రభుత్వమే బకాయిలు చెల్లించలేదని విద్యార్థులు గమనించాలన్నారు. నియోజకవర్గాన్ని సామాగ్రాభివృద్ధికి ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కృషి చేస్తున్నారన్నారు. ఆధునికమైన నిర్మాణాలు ఇందిరమ్మ ఇల్లు లతో పాటు ఆయాభివృద్ధి పనులకు కోట్ల రూపాయలతో అభివృద్ధి పథంలో ముందుండి నడిపిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

# అదనపు కట్నం వేధింపుల ఆరోపణలతో వివాహిత మృతి

- భర్తపై ఫిర్యాదు.. ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

గాయత్రి న్యూస్



అదనపు కట్నం కోసం భర్త వేధించడంతో వివాహిత ఉరివేసుకుని మృతి చెందినట్లు ఆమె సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్మకూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామానికి చెందిన బుర్ర చందర్ తన సోదరి చల్లా అఖిల (24) మృతిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అఖిలకు ఆత్మకూరు మండలం గూడెప్పడ్ గ్రామానికి చెందిన చల్లా ప్రవీణ్‌రెడ్డితో 2022 డిసెంబర్ 4న వివాహమైనట్లు తెలిపారు. వివాహమైన సుమారు రెండేళ్ల తర్వాత అదనపు కట్నంగా రూ.50 వేలు తీసుకురావాలని భర్త ప్రవీణ్‌రెడ్డి అఖిలను వేధించేవాడని చందర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. వారికి అధిక్‌రెడ్డి అనే కుమారుడు ఉన్నాడని తెలిపారు. భర్త పలుమార్లు అఖిలతో గొడవపడుతూ వేధించేవాడని, ఈ క్రమంలో ఆగస్టు 31న కూడా కట్నం కోసం ఆమెతో గొడవపడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 1న ఉదయం 7.30 గంటల నుంచి 8.40 గంటల మధ్య గూడెప్పడ్‌లోని తన నివాసంలో అఖిల ఉరివేసుకుని మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదులోని అంశాల ఆధారంగా ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో క్రైం నంబర్ 170/2026గా కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్లు 85, 80తో పాటు వరకట్న నిషేధ చట్టంలోని సెక్షన్లు 3, 4 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# నటించే జీవితములో సేవా కార్యక్రమాలు

గాయత్రి న్యూస్

నేటి జీవితంలో నటించే జీవితంలో రాజకీయ కోణమే ధ్యేయంగా భావించి కొంతమంది బడా వ్యక్తులు సామాన్యులను ఆసరాగా చేసుకుని చనిపోయినప్పుడు పరామర్శించడం, వివాహ శుభ కార్యక్రమంలో హాజరై ఫోటోలకు ఫోజులు ఇవ్వడం ఇలాంటి అనేక కార్యక్రమాలు చేస్తేనే రాజకీయ మనుగడ ఉంటుందని కొంతమంది అనేక కార్యక్రమాలు మానవీయ కోణంలో వ్యవహరిస్తున్నారు. రాజకీయమే పరమావధిగా ఆలోచించి అందరికీ సహాయపడేలా కృషి చేయాలి కానీ ఇదేదో రాజకీయాల లబ్దం కోసమే ఉన్నట్లుగా ఉందని మండల ప్రజలు వాపోతున్నారు. విషయం ఏమిటంటే మనకి అనుకున్న వాళ్లు కాదు మనకి ఓటు హక్కు అవసరం ఉన్నవాళ్లు కాదు ప్రతి ఒక్క వ్యక్తి కుటుంబానికి సంబంధించిన వ్యవహారంలో జోక్యం చేసుకొని పేద, నిరుపేద, దివ్యాంగులు, వృద్ధులు అనాధ పిల్లల లాంటి వాళ్ళకి సహాయం చేసి చేదోడు వాదోడుగా నివసించే వారే నిజమైన సామాజికవేత్తలు. కానీ అవకాశాన్ని బట్టి నటిస్తూ ఆర్థిక సహాయాలు సానుభూతులు తెలిపే విధానాలపై మండల ప్రజలు ఆలోచనలో పడ్డారు.

# బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడి దుర్మార్గం

- రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలి: తాళ్లపల్లి లక్ష్మణ్



తాడ్వాయి: హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని బీజేపీ తాడ్వాయి మండల అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మణ్ తీవ్రంగా ఖండించారు. రాజకీయ ప్రత్యర్థులను ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎదుర్కోవాల్సిన కాంగ్రెస్ శ్రేణులు గూండాల్లా వ్యవహరిస్తూ బీజేపీ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకోవడం దుర్మార్గమన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి గూండాయిజాన్ని ఎందుకు అడ్డుకోలేకపోయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయాలకే రక్షణ కల్పించలేని ప్రభుత్వం ప్రజలకు ఏ విధంగా భద్రత కల్పిస్తుందని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడే రాహుల్‌గాంధీ, తెలంగాణలో కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిపై తన వైఖరిని స్పష్టం చేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ గూండాల బెదిరింపులకు బీజేపీ కార్యకర్తలు ఏమాత్రం భయపడబోరని. బీజేపీ కార్యకర్తల సహనాన్ని బలహీనతగా భావించవద్దని హెచ్చరించారు. కాంగ్రెస్ శ్రేణులు ప్రజాస్వామ్య హద్దులు దాటి వ్యవహరిస్తే ప్రజల మధ్యనే వారికి తగిన రాజకీయ సమాధానం చెప్పే సత్తా బీజేపీ కార్యకర్తలకు ఉందన్నారు. భయపెట్టడం, బెదిరించడం ద్వారా బీజేపీ గొంతును అణచివేయడం ఎవరి వల్లా సాధ్యం కాదని, ప్రజాస్వామ్య పద్ధతుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తాళ్లపల్లి లక్ష్మణ్ తెలిపారు.

# ఆత్మకూరులో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**– ఆత్మకూరు మండల అధ్యక్షులు రేవూరి జలంధర్ రెడ్డి**



గాయత్రి న్యూస్

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆత్మకూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పరకాల నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పనిచేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు వంటి ప్రజా అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తున్నారని అన్నారు. రేవూరి ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో పరకాల నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందనే నమ్మకాన్ని కాంగ్రెస్ శ్రేణులు వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ స్పందనపై మండిపడ్డ బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు తంబళ్ల రవి

**– బాధిత కుటుంబానికి 1కోటి రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలి**



గాయత్రి న్యూస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు ?తంబళ్ల రవి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఈ పరిహారంపై బీజేపీ పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది,?ప్రాణానికి వెలకడతారా?:ఒక ఆదివాసీ బిడ్డ దారుణంగా హత్యకు గురైతే ప్రభుత్వం పరిహారం పేరుతో చేతులు దులుపుకోవాలని చూస్తోందని బీజేపీ నాయకులు విమర్శించారు,కంటితుడుపు చర్యలే..?కేవలం కొన్ని లక్షల పరిహారం,ఒక ఉద్యోగం ప్రకటిస్తే జరిగిన అన్యాయం తుడిచిపెట్టుకుపోదని,మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని మండిపడ్డారు,?ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష పడాలి,నిందితులను కాపాడే ప్రయత్నం చేయకుండా వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి,దోషులకు ఉరిశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,?బాధిత కుటుంబం పూర్తిగా శిరీష సంపాదనపైనే ఆధారపడి ఉనందున,కుటుంబానికి కనీసం రూ. 1కోటి రూపాయలు నష్టపరిహారంతో పాటు పక్కా గృహాన్ని కేటాయించాలని స్పష్టం చేశారు,

# నీరుకుళ్ళ కె తెలంగాణ పబ్లిక్ స్కూల్ కేటాయించాలి



గాయత్రి న్యూస్

పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తన జన్మదిన సందర్భంగా మనుస్సు మార్చుకొని తన చదివిన ఊరు నీరుకుళ్ళ కె స్కూల్ శాంక్షన్ చేయాలి అని బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు ఆర్షం మధుకర్ మాట్లాడడం జరిగినది. లేకుంటే స్కూల్ కోసం ఎందాకేనా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాం అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా లో నే నీరుకుళ్ళ గ్రామానికి చాల చరిత్ర ఉంది ఈ గ్రామంలో చదివిన పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానం లో ఉన్నారు స్కూల్ కోసం వారు అన్ని రకాలుగా సహాయం చేయడానికి ముందు వస్తున్నారు కవున మీరు దయతలచి గ్రామానికి ప్రాధాన్యత కల్పించాలి అన్నారు.

# బంబర గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన

**– అనుమానాస్పద మెసేజ్‌లు, లింక్‌లు ఓపెన్ చేయొద్దు: ఎస్ఐ దుర్గం మహేందర్**



గాయత్రి న్యూస్

వాంకిడి: వాంకిడి మండలంలోని గణేష్‌పూర్, బంబర గ్రామాల్లో వాంకిడి ఎస్ఐ దుర్గం మహేందర్ ఆధ్వర్యంలో సైబర్ నేరాల నివారణపై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని ఎస్ఐ వివరించారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పద్ధతిలో ప్రజలను మోసం చేస్తున్నారని ఎస్ఐ మహేందర్ తెలిపారు. స్నేహితులు, బంధువులు లేదా తెలిసిన వ్యక్తుల పేర్లతో వచ్చినట్లుగా కనిపించే అనుమానాస్పద మెసేజ్‌లు, లింక్‌లు, ఫైళ్లను తొందరపడి ఓపెన్ చేయవద్దని సూచించారు. గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సైబర్ నేరగాళ్లు ఫోన్ నంబర్లు, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఏటీఎం కార్డు వివరాలు, ఓటీపీ, పాస్‌వర్డ్‌లను సేకరించి మోసాలకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఫోన్ చేసి అత్యవసరమని చెప్పినా, బ్యాంకు అధికారులు లేదా ప్రభుత్వ అధికారులమని పరిచయం చేసుకున్నా వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను వెల్లడించవద్దని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ఉచిత బహుమతులు, ఉద్యోగ అవకాశాలు, లోన్లు, నగదు బహుమతులు, కేవైసీ అప్‌డేట్ వంటి ప్రకటనలను నమ్మి అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయవద్దని తెలిపారు. అనుమానాస్పద మెసేజ్ లేదా కాల్ వచ్చినప్పుడు వెంటనే కుటుంబ సభ్యులకు, పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరాలను అరికట్టవచ్చని ఎస్ఐ దుర్గం మహేందర్ అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఫోన్‌ను జాగ్రత్తగా వినియోగించడంతో పాటు, కుటుంబ సభ్యులు, గ్రామంలోని ఇతరులకు కూడా సైబర్ నేరాలపై

# ఈత మొక్కలతో పర్యావరణ పరిరక్షణతో పాటు గీత కార్మికులకు ఉపాధి

**ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం**





గాయత్రి న్యూస్

ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో దమ్మపేటలోని కోమల చెరువు కట్టపై మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేట గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధి హామీ కూలీలతో కలిసి తాటి, ఈత, ఖర్జూరం తదితర మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ హలావత్ బిచా నాయక్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక గీత కార్మికుల జీవనోపాధిని పెంపొందించే ఉద్దేశంతో ప్రతి ఏటా వర్షాకాలంలో తాటి, ఈత, ఖర్జూరం మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. నాటిన మొక్కలను సంరక్షించి పెద్దవిగా పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు మాట్లాడుతూ.. గీత కార్మికుల ప్రధాన జీవన వృత్తికి ఆధారమైన తాటి, ఈత చెట్లను విస్తృతంగా పెంచడం ద్వారా భవిష్యత్తులో గౌడ కుల వృత్తిపై ఆధారపడిన వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. చెరువు కట్టలపై ఈత, తాటి చెట్లను పెంచడం వల్ల వాటి వేర్లు భూమిలో బలంగా పాతుకుపోయి కట్టలు కోతకు గురికాకుండా రక్షణ కల్పిస్తాయని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించడం పర్యావరణ పరిరక్షణతో పాటు మన మనుగడకు ఎంతో అవసరమన్నారు. గ్రామస్తుడు చిన్నశెట్టి యుగంధర్ మాట్లాడుతూ.. మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తికాదని, వాటిని సక్రమంగా సంరక్షించి పెద్దవిగా పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. చెరువు కట్టపై మొక్కలు ఏపుగా పెరిగేందుకు అడ్డుగా ఉన్న పొదలు, పిచ్చి మొక్కలను తొలగించాలని పంచాయతీ సిబ్బంది, అధికారులకు సూచించారు.

కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి బండి అనంత్ కుమార్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, పసుమర్తి కుసుమాంబ, రామభద్రం, చిన్నశెట్టి నాగలక్ష్మి, ముక్తేశ్వరరావు, మధు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కక్కిరాల రమేష్, ధర్మసోతు నరేష్, అన్నవరపు నాగేంద్రరావు, పర్సా రామేశ్వరరావు, ఆబ్కారీ సిబ్బంది రాణా, పంచాయతీ సిబ్బంది వెంకటేష్, సింగ్, సాయి తదితరులు పాల్గొన్నారు. హెడ్‌లైన్‌ను మరింత వార్తాత్మకంగా మార్చండి వ్యాఖ్యలను సంక్షిప్తంగా, ప్రభావవంతంగా చేయండి ఆబ్కారీ పదప్రయోగాన్ని ఏకరీతిగా చేయండి

# వరంగల్ పోలీస్ కమీషనరేట్‌లో భారీగా ఇన్‌స్పెక్టర్ల స్థానచలనం

**– పాలనా సౌలభ్యం పేరిట 22 మందికి కొత్త బాధ్యతలు తక్షణమే అమల్లోకి వచ్చేలా ఉత్తర్వుల జారీ!**

గాయత్రి న్యూస్

వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో విస్తృత స్థాయి నియామకాలు చేపడుతూ 22 మంది ఇన్‌స్పెక్టర్లను వివిధ పోలీసు స్థానాలు, ప్రత్యేక విభాగాలకు మారుస్తూ అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇందులో భాగంగా వెయిటింగ్ ఫర్ పోస్టింగ్ (వి.ఆర్)లో ఉన్న ఎస్.శ్రీనివాస్‌ను స్టేషన్ ఘన్‌పూర్ ఎస్‌హెచ్‌ఓగా నియమించగా, అక్కడ పనిచేస్తున్న జి.వేణును రఘునాథపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా, ఇక్కడి ఎ.శ్రీనివాస్‌ను సిఎస్బీ విభాగానికి పంపడం జరిగింది. టాస్క్ ఫోర్స్‌లో బాధ్యతలు నిర్వహించిన పి.దేవేందర్ నర్మెట్ట సర్కిల్‌కు, సీపీటీసీలోని టి.రవికుమార్‌ను వరంగల్–జనగాం మహిళా ఠాణా (డబ్ల్యూపీఎస్–2) ఇన్‌ఛార్జ్‌గా నియమించగా, అక్కడ ఉన్న ఎ.సువర్ణ సిసీఎస్ విభాగానికి మారారు. టాస్క్ ఫోర్స్ అధికారి పి.మాంగీలాల్‌ను మిల్స్ కాలనీ ఠాణాకు జతచేస్తూ, కమిషనరేట్‌కు వచ్చిన భరత్ సుమన్‌ను పాలకుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా, ఇక్కడ పనిచేసిన వి.జానకిరామ్ రెడ్డిని సిఎస్బీకి కేటాయించారు. ఐటీ కోర్ సెల్‌లోని ఎ.ప్రవీణ్ కుమార్ స్థానంలో టీ.కిరణ్‌ను పిసిఆర్ నుంచి మారుస్తూ, వి.ఆర్.లోని ఎ.ప్రవీణ్ కుమార్‌ను పరకాల ఎస్‌హెచ్‌ఓగా, అక్కడ ఉన్న వి.క్రాంతి కుమార్‌ను టాస్క్ ఫోర్స్‌కు కేటాయించారు. వరంగల్‌కు వచ్చిన అనుముల శ్రీనివాస్‌ను ధర్మసాగర్ ఎస్‌హెచ్‌ఓగా, టాస్క్ ఫోర్స్ నుంచి జి.బాబులాల్‌ను ఆత్మకూరుకు, అక్కడ విధులు నిర్వహించిన ఆర్.సంతోష్‌ను పర్వతగిరి సర్కిల్‌కు పంపడం జరిగింది. పర్వతగిరి సిఐ బి.రాజగోపాల్‌ను టాస్క్ ఫోర్స్‌కు, వి.ఆర్.లోని కె.శ్రీనును ఎల్కతుర్తికి, పి.రమేష్‌ను హనుమకొండ మహిళా స్టేషన్ (డబ్ల్యూపీఎస్–1) ఎస్‌హెచ్‌ఓగా, ఇక్కడ పనిచేసిన కె.సూర్యప్రసాద్‌ను సీటీసీకి మారుస్తూ ఆదేశాలిచ్చారు. అలాగే వి.ఆర్.లో ఉన్న కె.సాయిరమణను సిఎస్బీలోని ఔషధ నియంత్రణ (డ్రగ్ కంట్రోల్) బృందానికి, సీసీఆర్‌బీలోని వై.సంజీవరావును వర్ధన్నపేట సర్కిల్‌కు, అక్కడి సీఐ కె.శ్రీనివాసరావును సీసీఆర్‌బీకి బదిలీ చేస్తూ కమిషనరేట్ పరిధిలో సదరు మార్పులు చేపట్టారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి



గాయత్రి న్యూస్

రాష్ట్రంలోని విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ–జేఏసీ, డీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ధర్పల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సంపత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు ప్రశాంత్, వడ్ల బాలయ్య, మహిపాల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఫీజులు చెల్లించలేక ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కళాశాలల్లో చదువులు కొనసాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిల విడుదలలో జాప్యం కారణంగా విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతోందని, కొందరు మధ్యలోనే చదువులు మానేసే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ–జేఏసీ మండల నాయకులు భాస్కర్ ముదిరాజ్, కిషన్, సాయిలు, అక్షయ్, గోపీ, గంగాధర్, నర్సయ్య, రాజేశ్వర్‌తో పాటు డీఎస్పీ–జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

**GAYATHRI NEWS Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/26/A3646 .. Cell No - 7386045673 ..... Printed ESHAGNA SERVICE INDIA PRIVATE LIMITED SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.